నవతెలంగాణ
మెదక్
ఆదివారం | 21 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

సీఎం రేవంత్ రెడ్డికి మతిస్థిమితం లేదు

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ-గజ్వేల్



భూమికి జానడు లేడు.. ఆవకాయ అంత మెదడు ఉంది.. నీ మెదడు పనిచేస్తలేదు.. ఇంకా రాతియుగంలోని ఉన్నట్లు కనిపిస్తుందని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం సాయంత్రం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఎస్ ఎల్ ఎన్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను దూలం లెక్క పెరిగినట్లు అనేకసార్లు ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆయన గురించి మాట్లాడాలంటే నేను మాట్లాడతా రాజ్యాంగంపై తమ పార్టీకి గౌరవం ఉందని అందులో తనకు గౌరవం ఉందని ఆ కుర్చీకి గౌరవం ఇస్తున్నామని ఆయన అన్నారు. భూమికి జానెడు లేవు. ఆవకాయ అంత మెదడు లేదు మెదడు ఉన్నోడు ఇలా మాట్లాడాలని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెతుకు సీమను అన్నపూర్ణగా మార్చింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలుసుకోవాలని ఇందిరాగాంధీ హయాంలో మెతుకు సీమ జిల్లాగా ఉందా రైలు వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ అంతా గజ్వేల్ సిద్దిపేట మెదక్‌లకే పోతుందని రేవంత్ రెడ్డి చెప్పిన విషయాలను ఆయన గుర్తు చేశారు. రైతులకు ప్రజలకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌కుందని అది ముఖ్యమంత్రి తెలుసుకోవాలన్నారు. వడగళ్లతో నష్టపోయిన రైతులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యం బాగా లేకున్నా పరామర్శించారని ప్రస్తుత ముఖ్యమంత్రి క్రికెట్ మ్యాచ్ చూస్తున్నారని విమర్శించారు. క్రికెట్ మ్యాచ్‌కి సమయం ఉంది తప్ప రైతులను పరామర్శించడానికి లేదా అని ఆయన ప్రశ్నించారు. మెదక్ జిల్లాలో మూడు జిల్లాలు చేసి ప్రజలకు పరిపాలనను చేరువగా అందించినట్లు ఆయన చెప్పారు. ఇందిరాగాంధీ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారా అని ఆయన ప్రశ్నించారు. 40 ఏళ్ల కలను కేసీఆర్ ప్రజలకు అందించినట్లు హరీష్ రావు అన్నారు. తమ పార్టీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి మెతుకు సీమ బిడ్డ అని పటాన్‌చెరులో ఓటు ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, అభ్యర్థి వెంకటరామిరెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, జిల్లా పార్టీ నాయకులు రాధాకృష్ణశర్మ, ప్రభాకర్ రెడ్డి, మాదాసు శ్రీనివాస్, జడ్పిటిసిలు మల్లేశం, జయము అర్జున్ గౌడ్, బాలమల్లు, కొట్టాల యాదగిరి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను సన్మానించిన ఖిజర్ యఫై

నవతెలంగాణ-జహీరాబాద్



టీఆర్ఎస్ ఏర్పడిన నాటి నుంచి పార్టీ తరఫున ఉన్నో పోరాటాలు చేసిన ఉద్యమకారులను, సీనియర్ నాయకులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖిజర్ యఫై తన కార్యాలయ ఆవరణలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2001లో టీఆర్ఎస్ ఆవిర్భవించిన నాటి నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాలో భాగమైన జహీరాబాద్ శాసనసభ పరిధి నుంచి కొద్దిమంది నాయకులు అధినేత కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ వస్తున్నార న్నారు. 2014, 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఉన్నప్పటికీ.. నియోజకవర్గనికి చెందిన ఉద్యమకారులను ఎన్నడూ పట్టిం చుకున్న పాపాన లేదని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఖిజర్ యఫై తన వ్యక్తిగత కార్యాలయ ఆవరణలో ఈద్ మిలాప్ కార్యక్రమన్ని నిర్వహించారు. పార్టీ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు పార్టీ జెండా మోసిన ఉద్యమ కారులు, సీనియర్ నాయకులైన శ్రీనివాస్ శాస్త్రి, ఆర్ సుభా ష్, తలారి అశోక్, ప్రభు యాదవ్, నామ రవికిరణ్ గుప్త, మొహమ్మద్ యాకుబ్, మొహమ్మద్ కలిమ్, సయ్యద్ మొ యిజుద్దీన్, మొహమ్మద్ హాశాంలకు అరుదైన గౌరవం ఇస్తూ పూలమాల శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. స్వరా ష్ట్రం కోసం ఉద్యమించి సాధించినా.. ఎలాంటి పదవు లు దక్కన్నప్పటికీ పార్టీని నమ్ముకొని ఉన్న ఉద్యమకారులను సన్మానించి గౌరవించడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహి ంచినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ శాస్త్రి, ఆర్ సుభాష్, అశోక్, నామ రవికిరణ్ గుప్త, ప్రభు యాదవ్, మొహమ్మద్ యాకుబ్, మొహమ్మద్ కలిమ్, సయ్యద్ మొయి ుజుద్దీన్, మొహమ్మద్ హాశాం, నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడిద్దాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-మెదక్



పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో సీపీఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మతోన్మాదాన్ని పెంచుతూ, ప్రశ్నించేవారిపై దాడులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి పెను ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాదం ముసుగులో అనేకమంది జర్నలిస్టులపై, మేధవులపై దాడులు దౌర్జన్యాలు సృష్టిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందని మండిపడ్డారు. దేశ సంపదను పూర్తిగా కార్పొరేట్ శక్తులకు పంచిపెడుతూ కార్మిక రంగానికి ద్రోహం చేస్తున్నారని, ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రమాదంలో నెట్టివేశారన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం నేటికీ ఎన్ని కోట్ల ఉద్యోగాలు భర్తీ చేసిందో తెలియజేయాలని ప్రశ్నించారు. వ్యవసాయ సంక్షోభం వల్ల రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు తెలిపారు. రైతాంగాన్ని వ్యవసాయం నుంచి దూరం చేసే కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 2015లో మోడీ పార్లమెంట్‌లో చేసిన కనీస మద్దతు ధర హామీ పదేళ్ల గడిచినా అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను రైతులకు సకాలంలో అందించడంలో విఫలమైనట్లు తెలిపారు. దేశంలో కార్మికులు, శ్రమ జీవులు, మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని గొప్పగా భావించే బీజేపీ మహిళలను చదువుకోవద్దని, ఉద్యోగాలు చేయవద్దని దుర్మార్గంగా మాట్లాడుతుందని తెలిపారు. బీజేపీ కార్మిక, ప్రజా, ఉద్యోగ వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రజాసంఘాలను నిర్బంధిస్తుందని తెలిపారు. ప్రశ్నించే వారిపై ఉపా చట్టాలను ఉపయోగించి, ప్రజాస్వామ్య హక్కులను హరిస్తుందని తెలిపారు. సీబీఐ, ఈడీ, ఈసీ వంటి చట్టబద్ధ సంస్థలను తన రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు దుర్వినియోగ పరుస్తుందన్నారు. ఒకే చట్టం, ఒకే ప్రభుత్వం వంటి నినాదాలతో దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కల్గిస్తుందన్నారు. నల్ల ధనాన్ని వెలికి తీసి రూ.15 లక్షలు ప్రతి ఒకరికి ఇస్తానని అకౌంట్లు తెరిపించినా10 పైసలు కూడ వేయలేదని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు మద్దతుగా ఓట్లు వేయాలని, బీజేపీని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం, కార్యదర్శివర్గ సభ్యులు నర్సమ్మ, బస్వరాజు, మల్లేశం, మహేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, బాలమని, మల్లేశం, గీత, నాయకులు సంగమేశ్వర్, తుకారాం, కాళిదాస్, అశోక్, నర్సింలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రమైన మెతుకుసీమ

- సీఎం హోదాలో తొలిసారి మెదక్ విచ్చేసిన రేవంత్ రెడ్డి
- సిఎస్ఐ చర్చి గ్రౌండ్ నుంచి రాందాస్ చౌరస్తా వరకు రోడ్ షో
- కార్నర్ మీటింగ్‌కు భారీగా తరలివచ్చిన ప్రజలు



నవతెలంగాణ-మెదక్



సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తొలిసారి మెదక్ జిల్లాకు విచ్చేయడంతో మెతుకుసీమ జనసంద్రమైంది. శనివారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెలిక్యాప్టర్ ద్వారా మెదక్ పట్టణంలోని సీఎస్ఐ గ్రౌండ్స్‌కు చేరుకున్న సీఎంకు మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు, నియోజకవర్గ ఇంచార్జీలు ఘన స్వాగతం పలికారు. సీఎస్ఐ చర్చి గ్రౌండ్ నుంచి ప్రచార వాహనంలో ర్యాలీగా రాందాస్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. సీఎం రాకతో మెదక్ వీధులన్నీ జనాలతో కిక్కిరిసిపోయాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీఎం ప్రసంగం పూర్తయ్యే వరకు మండుటెండలో ప్రజలు ఎంతో ఓపికగా ఉన్నారు. కళాకారుల నృత్యాలతో అలరించారు. కాంగ్రెస్ మూడు రంగుల జెండాలను ఊపుతూ, పువ్వులను చల్లుతూ కార్యకర్తలు జోష్ పెంచారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సభా స్థలానికి సీఎం చేరుకోకముందే ట్రాఫిక్‌ను మళ్లించారు.

వర్షం.... గాలులతో....
అతలాకుతలం





- చిరు జల్లుల వర్షం...ఈదురు గాలులు
- నేలరాలిన మామిడి, నిమ్మకాయలు
- కళ్లాల్లో తడుస్తున్న ధాన్యం రాసులు
- నేలవాలుతున్న కోతకొచ్చిన వరి పైర్లు
- యాసంగీలో అనావృష్టి...అతివృష్టి ప్రభావం
- కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర జాప్యం వల్ల రైతుకు తిప్పలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

యాసంగీ సీజన్‌లో అనావృష్టి వల్ల పంటలెండ్డాయి. ఉన్న పంట చేతికొచ్చే దశలో అకాల వర్షాలు పడి దెబ్బతీస్తున్నాయి. శనివారం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లోనూ చిరుజల్లులతో కూడిన వర్షం పడింది. బలమైన ఈదురు గాలులు వీచాయి. కోతకొచ్చిన వరి పైర్లు గాలుల వల్ల నేలవాలిపోయాయి. మామిడి, నిమ్మ కాయలు రాలిపడ్డాయి. కళ్లాల్లో ధాన్యం రాసులు తడిసిపోతున్నాయి. నత్తనడకగా సాగుతున్న ధాన్యం కొనుగోళ్లకు వర్షాలు మరింత ఆటంకం కల్గించాయి. దీంతో అన్నదాతలు తిప్పలు పడుతున్నారు.

యాసంగీ సీజన్ రైతులకు అనుకూలంగా మారింది. కరువు ఛాయలు అలుముకోవడంతో సాగునీటి ఎద్దడి సమస్య ఎదురైంది. దీంతో వరి సాగు విస్తీర్ణం మూడు జిల్లాల్లో కలిపి లక్షన్నర ఎకరాల్లో తగ్గింది. జలాశయాలు, బోరు బావుల ఆధారంగా మూడు జిల్లాల్లో కలిపి 7.50 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. వరి పైర్లు పెరుగుతున్న దశలోనే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సాగునీటి ఎద్దడి ఏర్పడింది. ప్రధాన జలాశయాల నుంచి తాగునీటి అవసరాలు, వేసవి తర్వాత వర్షాలు పడకపోతే ఏర్పడే ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని సాగునీటి విడుదలలో అధికారులు జాగ్రతలు పాటించారు. దీంతో సాగు చేసిన విస్తీర్ణానికి సరిపడ సాగునీటిని విడుదల చేయలేదు. దీంతో రైతులు రోడ్లెక్కి ఆందోళన చేశారు. బోరు బావుల్లోనూ భూగర్భ జలాలు అడుగంటడడం వల్ల పంట పొలాలెండిపోయాయి. వరితో పాటు ఇతర పంటలపైన కూడా సాగునీటి ఎద్దడి ప్రభావం కనిపించింది. ముఖ్యంగా జొన్న, సజ్జ, మొక్కజొన్న, ఉల్లి, ఆలుతో పాటు ఇతర పండ్లు, కూరగాయల సాగులోనూ సమస్యలొచ్చాయి.

వర్షాల వల్ల తడుస్తున్న ధాన్యం

వర్షం పడడంతో కళ్లాల్లో ఉన్న ధాన్యం తడుస్తోంది. ఇప్పటికే సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో వరి కోతలు షురూ అయి ధాన్యం మార్కెట్‌కు వచ్చింది. మెదక్‌లోనూ కోతల పనులు జరుగుతున్నాయి. కాస్త నీటి లభ్యత ఉండడంతో మెదక్ జిల్లా వ్యాప్తంగా వరి పైర్లు కొంత పచ్చగా ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వెయ్యి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులున్నాయి. ఎండలు కాస్తుండడంతో రైతులు వరి కోత మిషన్ల ద్వారా కోత కోసి నేరుగా ధాన్యాన్ని తెచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోశారు. తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉంటే మద్దతు ధర రాదు. దీంతో రైతులు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. కొందరు రైతులు ఆరబోసి రాసులు చేసినా కాంట వేయడంలో ఆలస్యమైంది. ఇంతలో వర్షం కురియడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు తడుస్తున్నాయి.

కొనుగోళ్లల్లో జాప్యం

ధాన్యం కొనుగోళ్ల విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరువు వల్ల పంటలెండి నష్టపోయామని, తీరా వర్షం వల్ల ధాన్యం తడిసి మరింత నష్టపోతున్నామనం పలువురు రైతులు కొనుగోళు కేంద్రాల వల్ల మండిపడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వాతావరణం చల్లబడి శనివారం రోజంతా వర్షం పడింది. ఎండ కాస్తునే మధ్య మధ్యలో చిరుజల్లులతో కూడి వర్షం కురిసింది. దీంతో ధాన్యం రాసులపై పట్టాలు కప్పన చోట తడిసిపోయాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, ఫాడీక్లీనర్లు, తార్పాలిన్లు సరిపడ లేకపోవడం వల్ల కొనుగోళ్లు సవ్యంగా సాగట్లేదు. రైతుల సొంత పట్టాలు తప్ప కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్లు ఇవ్వకపోవడం వల్ల వర్షాలొస్తే ధాన్యం తడుస్తుందని రైతులు అంటున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నదనే నెపంతో రెవెన్యూ, పోలీస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను పట్టించుకోవడంలేదు. తహశీల్దార్లు, ఆర్డీఓలు, ఇతర రెవెన్యూ సిబ్బంది ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిత్యం పర్యవేక్షించేది. రైతు మిల్లర్లను పురమాయించి వెంట వెంట ధాన్యం లారీల లోడ్‌ను దించుకునేలా చూసేది. ధాన్యం రవాణాకు సరిపడ వాహనాల్ని సమకూర్చే విషయంలో పోలీసులు జోక్యం చేసుకుని ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులతో మాట్లాడేది. ప్రస్తుతం సివిల్ సప్లయి, పీఎసీఎస్ సిబ్బంది మాత్రమే కొనుగోళ్లు చూస్తున్నారు. కలెక్టర్లు కూడా ఒకటో రెండు చోట్ల క్షేత్రస్థాయిలో పర్యటించినా ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా ఉన్నందున పర్యవేక్షణ అంతగా చేయట్లేదని చెప్పాలి.

రాలిన మామిడి, నిమ్మకాయలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల బలమైన ఈదురు గాలులు వీచాయి. గాలులు వీచడం వల్ల కొతకు వచ్చిన మామిడి కాయలు రాలిపోయాయి. మెదక్, సిద్దిపేట, వర్గల్, ములుగు, మర్కుక్, గజ్వేల్, సంగారెడ్డి, నర్సాపూర్, నిజాంపేట, రామాయంపేట, చేగుంట, నార్సింగ్ తదితర ప్రాంతాల్లో మామిడి కాయలు రాలిపోయాయి. అదే విధంగా నిమ్మకాయలు కూడా గాలులకు రాలిపోయాయి. కాయలు రాడడం వల్ల రైతుకు తీవ్రంగా నష్టమేర్పడుతుంది. పండ్ల తోటలను ముందే లీజ్‌కు ఇవ్వడం, లేదంటే తోటపైనే కాయను విక్రయించడం జరుగుతుంది. దీంతో తోటల యాజమానులు, కౌలుదారులు, వ్యాపారులు సైతం వర్షం, గాలుల వల్ల నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ నామినేషన్

- అనిల్ గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన పోచారం
- కాంగ్రెస్ అలవిగాని హామీలిచ్చి మోసం చేస్తోంది



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ తన నామినేషన్ పత్రాలను శనివారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు అందజేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాణిక్యరావు, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్దన్‌తో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఓట్ల కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో ప్రజల్ని మోసం చేస్తున్నామని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అలవిగాని హామీలిచ్చి ఎన్నికల్లో గెల్చిందన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెల అవుతున్నా ఇచ్చిన హామీల్ని అమలు చేయట్లేదన్నారు. బస్సుల్లో ప్రయాణం తప్ప ఏ హామీని పూర్తిగా అమలు చేసిందిలేదన్నారు. రైతుల విషయంలో పెట్టుబడి సాయం ఇప్పటికీ అనేక మందికి వేయలేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాసంగీ సీజన్‌లో ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాడడంతో రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించాల్సి వచ్చిందన్నారు. కౌలు దారులకు, వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న పెట్టుబడి సాయం కూడా ఇవ్వలేదన్నారు. మహిళలకు రూ.2500 సాయం ముచ్చట మరిచారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. జాతీయ పార్టీలు ఒక వైపు, ప్రాంతీయ పార్టీలు ఒక వైపు పోటీ పడుతున్నాయన్నారు. స్థానికులకు ప్రజలు మద్దతుగా నిలుస్తారన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పదేళ్ల పాలనలో తెలంగాణకు చేసిందేమీలేదన్నారు. జహీరాబాద్‌లో బీజేపీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి గతంలో పదేళ్లు ఎంపీగా చేసి నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కూడా ఐదేళ్లు ఎంపీగా పనిచేసినా ఏం చేయలేకపోయారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ 20 ఏళ్లుగా ఉద్యమంలో ఉన్నారన్నారు. ప్రజలకు సేవ చేయాలని సేవాభావంతో ముందుకొచ్చారన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మూడో రోజు 14 నామినేషన్లు

జహీరాబాద్‌లో ఐదు...మెదక్‌లో 9 నామినేషన్లు

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి శనివారం 9 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. జహీరాబాద్ నుంచి ఐదు నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. జహీరాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గాలి అనిల్‌కుమార్‌తో పాటు స్వతంత్ర అభ్యర్థులు ప్రవీణ్, రామారావు పాటిల్, బి.మారుతీరావు (రెండు సెట్లు), టీపీఎస్ పార్టీ అభ్యర్థిగా కొత్త బలిజ బస్వరాజ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మూడో రోజున 9 మంది నామినేషన్లు దాఖలుచేశారు. అదే విధంగా స్వతంత్ర అభ్యర్థులుగా గౌటి మల్లేశ్, దుబాల శ్రీశైలం, కె.సత్యనారాయణ గౌడ్, చిక్కులపల్లి నవీన్, నాగమణి (రెండు సెట్లు) కొట్యూరు ప్రతాప్, గొంది భుజంగం, ఏ.లక్ష్మణ్, బండపల్లి శ్రీనివాస్ నామినేషన్లు వేసిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి అందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మెన్

పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన మంత్రి దామోదర్

నవతెలంగాణ-జోగిపేట



అందోల్-జోగిపేట మున్సిపల్ బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ పడిగే సుమిత్ర, జోగిపేట చేనేత సంఘం మాజీ అధ్యక్షులు పడిగే సత్యం తోపాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి మంత్రి దామోదర్ రాజనర్సింహ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సంగారెడ్డిలోని మంత్రి నివాసానికి జోగిపేట నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు వెళ్లారు. మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్‌ల చేరికతో బీఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది. మెజార్టీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ బలం పెరిగింది. బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని, అందరం కలిసికట్టుగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని మంత్రి దామోదర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, అందోల్,జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, డి శంకర్, రంగ సురేష్, కే. నాగరాజు, దుర్గేష్, చందర్, హరికృష్ణ గౌడ్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ డి వెంకటేశం, మాజీ వార్డ్ మెంబర్ పట్లోళ్ల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు హనుమాన్లు, శ్రీధర్, కృష్ణ, రాజశేఖర్, వినయ్ గౌడ్, మల్లేశం, ఎర్రగోళ్ల నరేష్, మురళి, కడాల విట్టల్, మల్లేశం, మదారి శివయ్య, బాయికాడి సాయి, బీర్ల అనిల్, శివచందర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం రోడ్డుపై యువకుడి నిరసన

-స్తంభించిన ప్రయాణికుల రాకపోకలు

నవతెలంగాణ-ఝరాసంగం





ఇంటి పక్కనే నీటి ట్యాంకు ఉన్నప్పటికీ.. తన ఇంటికి మాత్రం మంచినీటి సమస్య తీరట్లేదని ఓ యువకుడు రోడ్డుపై ముళ్ల కంచె వేసి ఖాళీ బిందెలతో నిరసన తెలిపాడు. ఈ ఘటన ఝరాసంగం మండలంలోని మాచ్నూర్ గ్రామంలో శనివారం జరిగింది. పూర్తి వివరాలల్లోకి వెళ్తే.. మాచ్నూర్ గ్రామంలో 15 రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదని.. అలాగే గ్రామంలోని బోరు ద్వారా కూడా నీటి సరఫరా జరగకపోవడంతో తమ కాలనీలో నీటి ఎద్దడి ఉన్నదని యువకుడు రోడ్డుపై నిరసన తెలిపాడు. ముళ్ల కంచె వేసి.. ఖాళీ బిందెలతో బైటాయించడంతో.. మాచ్నూర్ ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలు భారీ ఎత్తున నిలిచిపోయాయి. నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నీటి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చేవరకు రోడ్డుపై నుంచి కదిలేది లేదని కూర్చున్నాడు. ఆ రోడ్డు గుండె వెళ్లే కొందరు నాయకులు నచ్చ చెప్పడానికి ప్రయత్నించి.. యువకుడితో మాట్లాడి రేపటిలోగా తాగునీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని నచ్చ చెప్పారు. అయినా అతడు విరమించకపోవడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని నచ్చజెప్పడంతో విరమించారు.

సంఘీభావనిధి అందించిన కార్మికులకు జేజేలు

- కార్మికుల నుంచి సేకరించిన నిధి.. కేవీపీఎస్ జిల్లా కమిటీకి అందచేత



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో సామాజిక వారోత్సవాల సంద ర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికుల నుంచి సేకరి ంచిన సామాజిక సంఘీభావ నిధిని సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) జిల్లా కమిటీకి సీఐటీయూ జిల్లా నాయకులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమా లను బలపరుస్తూ సంఘీభావనిధిని అందించిన కార్మికులకు జేజేలు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటమే కాకుండా సంఘీభావ కార్యక్రమాల్లో కార్మిక వర్గం ముందు ఉండడం అభినందనీయమన్నారు. సీఐటీయూ వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు బిటి రణదీవే వర్ధంతి ఏప్రిల్ 6 నుంచి అంబేద్కర్ జయంతి వరకు మహనీయుల జయంతి వర్ధంతిల సందర్భంగా సామాజిక సంఘీభావ నిధి సేకరిం చడం జరిగిందన్నారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లాలో కార్మికుల నుంచి సేకరించిన రూ.70 వేలు కేవీపీ ఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ అందజేయడం జరిగింద న్నారు. పాలకులు దళిత, బహుజన మైనార్టీల సమస్యలు పరిష్కారం చేయకుండా వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్న దుస్థితి ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం దళిత, గిరిజన, మైనార్టీల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న దన్నారు. కులం మతం ప్రాంతం పేరుతో దాడులను ప్రోత్స హిస్తున్నదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కు ద్వారా బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. సామాజిక న్యాయం, మతసామరస్యం, ఆర్థిక సమానత్వం, కుల నిర్మూలన వంటి లక్ష్యాల సాధన కోసం సీఐటీయూ అనేక పోరాటాలు నిర్వహి స్తుందన్నారు. సామాజిక ఉద్యమాలకు సీఐటీయూ సంఘీభావంగా అన్ని రకాల తోడ్పాటును భవిష్యత్తులో అందిస్తున్న ్దని, ప్రత్యక్ష పోరాటంలో భాగస్వామ్యం అవుతామన్నారు. సామాజిక ఉద్యమాలను బలపరిచి విరాళాలు ఇచ్చి ప్రజా ఉద్యమాలను బలపరుచుతున్న కార్మిక వర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, కోశాధికారి కె. రాజయ్య, నాయకులు యాదగిరి, ప్రవీణ్, మహిపాల్, విద్యాసాగర్, సురేష్, నాగేశ్వరరావు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలు తయారుచేసిన ఐదుగురికి జైలుశిక్ష

- పరారీలో ఒకరు..
- వివరాలు వెల్లడించిన ఎస్పీ రూపేష్

నవతెలంగాణ-అమీన్‌పూర్

రాష్ట్రంలో భూముల విలువలు పెరగడంతో అక్రమార్కులు అడ్డదారుల్లో డబ్బులు సంపాదించాలని నేరాలకు పాల్పడుతు న్నారని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ ఓనర్లను సృష్టించి ప్లాట్లు కాజేయాలని చూసిన 5 మంది వ్యక్తులను సీసీఎస్ పోలీసులు శనివారం న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరాలను వెల్లడించారు.. అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే కరిపోతుల మహేష్.. 2023 జనవరి నెలలో అమీన్పూర్ గ్రామంలో 120 గజాల ప్లాట్లు అసలు యజమాని ఎస్బి పరమేశ్ వద్ద కొనుగోలు చేశాడు. అదే కాలనీలో నివసించే తిరుపతి రాథోడ్ దేవేందర్ రెడ్డి, రవిగౌడ్, దుర్గాప్రసాద్, అశోక్, సుబ్బారావులు చాలా కాలంగా ఖాళీగా ఉన్న కరుపోతుల మహేష్ 120 గజాల ప్లాట్ ను కాజేయాలని పథకం వేశారు. అనుకున్న తడువుగా తప్పుడు పత్రాలను సృష్టించి రూ.20 లక్షలకు సెటిల్మెంట్ చేసుకోమని లేనియెడల ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరింపులు మొదలుపెట్టారు. దీంతో మహేష్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసుల విచారణలో ప్లాట్లు ఎలాగైనా దక్కించుకోవాలని తిరుపతి రాథోడ్ అనే వ్యక్తి పాకాలపాటి జాన్ స్టీవెన్సన్ అనే వ్యక్తి పేరును పరమేశ్వరయ్యగా నకిలీ ఆధార్ కార్డు తయారు చేసి పి టి ఐ నెంబర్ ఇంటి నెంబర్ తో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించాడు. తిరుపతి రాథోడ్ డాక్యుమెంట్ నెంబర్ 113/2023 ప్రకారం 30.06.2033 రోజున జిపిఏ చేసుకున్నట్లుగా తప్పుడు పత్రాలను కూడా తయారు చేశాడు. ఎస్పీ ఆదేశాలతో సీసీఎస్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టగా దుర్గాప్రసాద్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. ఏ1. రత్లావత్ తిరుపతి (27), ఏ2. నల్లెడ దేవేందర్ (37), ఏ3. మెరుగు రవి (43), ఏ4. గుండు వెంకట సుబ్బారావు (48), ఏ5. పాకాలపాటి జాన్ స్టోన్ స్టీవెన్సన్ (61) గా వివరాలను పోలీసులు వెల్లడించారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
ఆదివారం | 21 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన డీఏఓ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా సంగమేశ్వర ఫర్టిలైజర్, పెద్దచెల్మెడ కాలనీలోని పీఏసీఎస్ సొసైటీ షాపులను డీఏఓ నర్సింగ్‌రావు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. రైతులకు మోసం చేయకుండా మంచి విత్తనాలు, ఎరువులు అందించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని.. చేస్తే మాత్రం లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ఎరువులు, విత్తనాలు తీసుకుంటే రైతులు తప్పని సరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏవో శివకుమార్ తదితరులు ఉన్నారు.

మూడో రోజు 5 నామినేషన్లు



నవతెలంగాణ-సంగారెడ్డి

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి మూడో రోజైన శనివారం ఐదు (5) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా అనిల్ కుమార్ గాలి (1) సెట్, ఆయన తరపున జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు (1) సెట్, స్వతంత్ర అభ్యర్థి గా.ప్రవీణ్, టీపీఎస్ పార్టీ అభ్యర్థి తరపున కొత్త బలిజ బస్వారాజ్, స్వతంత్ర అభ్యర్థిగా రామారావు పాటిల్ లు ఒక్కొక్క సెట్ చొప్పున, స్వతంత్ర అభ్యర్థిగా బి. మారుతీరావు రెండు సెట్ల చొప్పున నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు అందజేశారు. మొదటి, రెండు, మూడోరోజు కలుపుకొని ఇప్పటి వరకు 9 మంది నామినేషన్లు దాఖలు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

గీతమ్‌కు ఐసీఎస్ఎస్ఆర్ పరిశోధనా ప్రాజెక్టు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ హైదరాబాద్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎం.జయశ్రీకి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసింది. ఈ విషయాన్ని బిజినెస్ స్కూల్ ఇన్చార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. పర్యావరణం, సామాజిక, పాలన (ఈఎస్జీ)లతో పాటు సంస్థ పనితీరు అధ్యయనం: భారతీయ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ నుంచి అనుభానిక సాక్ష్యం' పేరుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు పర్యావరణ, సామాజిక, పాలనా కారకాలు, ఫార్మాస్యూటికల్ కంపెనీల పనితీరు మధ్య పరస్పర సంబంధాన్ని పరిశోధించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె తెలిపారు. ఈ పరిశోధనలో ఈఎస్జీ, సంస్థ పనితీరు యొక్క ద్వి-దిశాత్మక ప్రభావాన్ని అన్వేషిస్తున్నదన్నారు. ముఖ్యంగా, ఈ అధ్యయనం భవిష్యత్ తరాల ప్రయోజనాలను కాపాడే ఆవశ్యకతను పరిష్కరించడం ద్వారా సామాజిక ఔచిత్యాన్ని కలిగి ఉందన్నారు. ఏడాది కాల వ్యవధితో చేపట్టే ఈ ప్రాజెక్టుకు రూ.8 లక్షలను గ్రాంటుగా ఐసీఎస్-ఎస్ఆర్ మంజూరు చేసినట్టు డాక్టర్ దివ్య కీర్తి వివరించారు. ప్రొఫెసర్ ఎం.జయశ్రీ ప్రధాన పరిశోధకురాలిగా సంస్థ పనితీరుపై ఈఎస్జీ రిపోర్టింగ్ ప్రభావాన్ని పరిశీలించడానికి నాయకత్వం వహిస్తారన్నారు. ఈ పరిశోధనలో సాయపడేందుకు గాను పరిశోధనా సిబ్బంది అవసరం ఉందని, మేనేజ్ మెంట్, కామర్స్‌లో మాస్టర్స్ డిగ్రీతో పాటు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఎంఫిల్/పీహెచ్‌డీ కలిగిన ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని డాక్టర్ దివ్య కీర్తి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం jmangala@gitam.edu ద్వారా ప్రొఫెసర్ ఎం.జయశ్రీని సంప్రదించాలని సూచించారు. ఐసీఎస్ఎస్ఆర్ నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ జయశ్రీని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు అభినందించి, నిర్ణీత గడువులోగా పరిశోధనా ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు పేర్కొన్నారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

- అభ్యర్థి ఖర్చు వివరాలు పక్కగా నమోదు చేయాలి
- మీడియా సెంటర్‌లో, జాతీయ ఛానల్లో వార్తలు కూడా సేకరించాలి
- ఐఆర్ఎస్ అధికారి సునీల్ కుమార్ రాజ్ వాన్ని



నవతెలంగాణ-సంగారెడ్డి

పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారానికి పార్టీ ద్వారా, స్వతంత్ర అభ్యర్థులు ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద లెక్కించాలని 06-మెదక్ జిల్లాకు నియమించబడిన వ్యయ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి సునీల్ కుమార్ రాజ్ వాన్ని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి శనివారం ఆయన రాగా.. రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి , సంగారెడ్డి ఆర్‌డీఓ వసంత కుమారి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీసీ, ఎస్‌జీఆర్ ఎస్, ఎలక్షన్ కంట్రోల్ రూమ్, సి విజిల్, ఏంసీఏంసీ కేంద్రాలను పరిశీలించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో సంగారెడ్డి పటాన్‌చెరు సెగ్మెంట్లలో ఎన్నికల ఏర్పాట్లు, ఓటరు జాబితా, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ, ఎస్ఎస్‌టీ టీమ్‌ల వివరాలు అదనపు కలెక్టర్ మాధురి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానాస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎస్ఎస్‌సి అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద చూపించాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను డబ్బు, ఇతర బహుమతులు, మద్యం పంపిణీ తదితర అంశాలకు ప్రభావితం చేయకుండా ఉండడం కోసం, ఎన్నికల సంఘం వివిధ రకాల టీమ్లను ఏర్పాటు చేసి ఎన్నికలలో అభ్యర్థి పెట్టే ఎన్నికల ఖర్చు రికార్డు చేయిస్తున్నదన్నారు. అధికారులు రికార్డు చేసిన ఎన్నికల వ్యయం అభ్యర్థి చూపే ఎన్నికల వ్యయంతో సరిపోలన్నారు. అనంతరం సి విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ సెంటర్, మీడియా సెంటర్‌లను వ్యయ పరిశీలకులు పరిశీలించారు. మీడియా సెంటర్లు పత్రికల్లో టీవీ ఛానల్‌లో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం, సోషల్ మీడియా పోస్టులు, జాతీయ ఛానెల్స్ పోస్టులు, ప్రకటనలు, వివరాలను రికార్డు చేయాలని మీడియా సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు. ఏంసీఏంసీ ద్వారా ఎన్నికల్లో చేసిన ప్రకటనలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా రోజు వారి దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్‌పై దృష్టి సారించాలని, సోషల్ మీడియా పై పటిష్టంగా నిఘా ఉండాలన్నారు. పెయిడ్ ఐటమ్స్‌కి రేట్ కార్డు ప్రకారం ఖర్చు వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని, అలాగే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. లేని యెడల ఖర్చు వ్యయాన్ని జమ చేయాలని సూచించారు. మీడియా సెంటర్లు, పత్రికల్లో టీవీ ఛానల్స్‌లో అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సోషల్ మీడియా పోస్టులు, జాతీయ ఛానెల్స్ పోస్టులు, ప్రకటనలు, వివరాలను రికార్డు చేయాలని మీడియా సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోనేలా అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. ఆయనవెంట ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జూన్ 1 వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం

జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 19 నుంచి జూన్ 1 సాయంత్రం ఆరున్నర గంటల వరకు ఎగ్జిట్ పోల్స్‌ను జాతీయ ఎన్నికల సంఘం నిషేధించినట్టు జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎగ్జిట్ పోల్స్ నిర్వ హించినా, పత్రికల్లో ప్రచురించిన టీవీ, ఇతర ప్రసార మాధ్య మాల్లో ప్రసారం చేసినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నిబంధనలకు లోబడి జూన్ 1 సాయంత్రం 6:30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ ఎవరు నిర్వహించొద్దని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, సెక్షన్ 126(ఏ) ప్రకారం శిక్షార్హులన్నారు.

రేపటి వరకు 'పాలీసెట్' పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-సంగారెడ్డి

పాలిటెక్నిక్ విద్యను అభ్యసించేందుకు ఆసక్తిగల విద్యార్థులు పాలిసెట్ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు రేపటి(సోమవారం) వరకు గడవుందని సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.యం. శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు మే24న అర్హత పరీక్షను నిర్వహిస్తారని.. పరీక్షకు దరఖాస్తు రుసుం ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు రూ.500చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.



విద్యార్థులు లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలి

నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థులు భవిష్యత్తులో తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధనకై ముందుకు సాగాలని, అప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని జోగిపేట ఆర్డీఓ పాండు సూచించారు. శనివారం జరిగిన స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి ఆయన విశిష్ట అతిథులుగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తమ విలువైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యతోనే గుర్తింపు వస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్ కుమార్, ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ కమిషనర్‌తిరుపతి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి అడవి రాజు, అకాడమీ కోఆర్డినేటర్ ఏ గోపాల్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



అకాల వర్షం.. అపార నష్టం

- చేసిన కష్టం నీటి పాలు
- ప్రభుత్వమే ఆదుకోవాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-పుల్కల్

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు శనివారం కురిసిన భారీ వర్షానికి నీట మునిగాయి. మరో పదిరోజుల్లో చేతికి అందాల్సిన పంటలు.. నీటిలో మునిగిపోవడం చూసి రైతన్న తీవ్ర నిరాశకు గురయ్యాడు. శనివారం ఒక్కసారిగా కురిసిన వర్షానికి పుల్కల్ ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. ప్రయివేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక ధరలకు పెట్టుబడి తెచ్చి పంట సాగు చేశామని.. చేతికొచ్చిన పంట కండ్లముందే నేలపాలైందని రైతులు వాపోతున్నారు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే స్పందించి నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని కోరుతున్నారు. లేని యెడల ఆత్మహత్యలే దిక్కు అంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు.

అబద్ధాల ప్రచారంలో కాంగ్రెస్ నాయకుల పోటాపోటీ..

- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు
- కేంద్రంలో రాహుల్ కాంగ్రెస్ పాలన ఉంటే..
- రాష్ట్రంలో రేవంత్ ఎజెండా నడుస్తున్నదని ఎద్దేవా



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలో అబద్ధాల ప్రచారంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. వచ్చిన అనంతరం కూడా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అబద్ధాలు ప్రచారం చేయడంలో పోటీ పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖిజర్ యఫై శుక్రవారం రాత్రి ఏర్పాటుచేసిన ఈద్ మిలాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హరీశ్‌రావు పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రంలో రాహుల్ గాంధీ ఎజెండా నడుస్తుంటే.. దానికి విరుద్ధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అజెండా అమలు జరుగుతున్నదన్నారు. ప్రియాంక గాంధీ సైతం ఇక్కడ నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటన చేసినా.. అసలు ఆ హామీ తాము ఇవ్వలేదనడం విడ్డూరమన్నారు. మహిళల ఖాతాల్లో డబ్బులు లేవు, రైతు బంధు లేదు, రైతులకు బోనస్ లేదు, పెన్షన్లు లేవు అంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. హామీలను అమలు చేయకపోగా.. అమలు చేయాలని అసెంబ్లీలో అడిగితే తాము హామీలే ఇవ్వలేదని బట్టి విక్రమార్క ఎదురు దాడి చేయడం హేయనీయమన్నారు. ఇటీవలే కేరళ వెళ్ళిన ముఖ్యమంత్రి రేవంత్.. అక్కడ అధికారంలో ఉన్న సీపీఐ(ఎం) బీజేపీతో కలిసి పనిచేస్తుందని ప్రకటన చేస్తుంటే యావత్ ప్రపంచం నవ్విపోతున్నదన్నారు. తమ ప్రాణాలైనా తెగించడానికి సిద్ధమైన సీపీఐ(ఎం)నాయకులు ఏ కోశాన కూడా బీజేపీతో అలయన్స్ పెట్టుకోరన్న కనీస ఇంగిత జ్ఞానం లేకుండా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డికి గురువైన చంద్రబాబుకు బీజేపీతో మంచి సంబంధాలు ఉన్నాయని.. త్వరలోనే బీజేపీలోకి వెళ్లే ఆస్కారం ఉన్నదన్నారు. రాష్ట్రపతి తమ ప్రభుత్వ హాయంలో చేసిన బిల్లులకు నెలల తరబడి పెండింగ్ పెట్టేవారని.. కానీ ప్రస్తుతం రేవంత్‌రెడ్డి బిల్లు పంపించిన 12 గంటల లోపు రాజభవన్ ముద్రపేస్తుందని దీన్ని చూస్తుంటే బీజేపీతో ఏ స్థాయి సంబంధాలు ఉన్నాయో ఇట్టే ప్రజలందరూ అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం మొదటి రంజాన్ పండగ కేసీఆర్ తోఫా లేకుండా మైనార్టీలు జరుపుకోవడం బాధాకరమైన విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీజేపీకే లాభం చేకూరుతుందని.. ఈ విషయాన్ని మైనారిటీలు కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఐఎం నాయకులు కూడా లౌకికవాదుల పార్టీ వైపు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, పార్టీ మండలాధ్యక్షులు, నియోజకవర్గ బీఆర్ఎస్ కుటుంభ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు, మాజీ కౌన్సిల్లర్‌లు తదితరులు పాల్గొన్నారు.



భూసారెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో యాన్యువల్ డే

నవతెలంగాణ-మునిపల్లి

ఐదేండ్ల లోపు చిన్నారులకు, తల్లి పిల్లలకు అంగన్వాడి కేంద్రాలు అనురాగ వేదికగా నిలిచాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ శైలజ అన్నారు. మండలంలోని భూసారెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి కార్యకర్త నాగరాణి, శివకళ శనివారం నిర్వహించిన యన్యువల్ డే కార్యక్రమానికి హాజరై.. ఐదేళ్ల లోపు చిన్నారులకు పోషకాలతో కూడిన భోజనం, ఆటపాటలను నేర్పుతూ చిన్నారుల ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ప్రాథమిక విద్య స్థాయిలో సాధించిన ఘనతను చాటి చెప్పేందుకు అ బ్జర్వేషన్ బుక్స్ అసెస్మెంట్ కార్డులను తల్లిదండ్రులకు అందజేశారు. చిన్నారుల మెడలో మెడల్స్ వేసి ప్రశంసిస్తు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అజీమ్ ప్రేమిజీ సౌండేషన్ మనోహర్‌రెడ్డి, హెచ్ఎం రమణకుమార్, యూత్ లీడర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రాజకీయాలను అడ్డుపెట్టుకుని ఇతరులపై బురద చల్లడం హేయనీయం

నవతెలంగాణ-జహీరాబాద్

తమ వ్యాపారాలను, అక్రమాలను కాపాడుకునేందుకు మామ అల్లుళ్ల రాజకీయాలను అడ్డం పెట్టుకొని ఇతర నాయకులపై బురద చల్లడం హేయనీయమని బీజేపీ రాష్ట్ర నాయకులు దిశెట్టి పాటిల్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్.. ఎంపీ బీబీ పాటిల్ పై వేసిన కేసును రాష్ట్ర హైకోర్టు కొట్టి వేయడంతో తన అపజయాన్ని జీర్ణించుకోలేక లేనిపోని ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత విమర్శలకు దిగడం మంచి పరిణామం కాదని హెచ్చరించారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఎంపీ బీబీ పాటిల్ కేంద్రీయ విద్యాలయం, రైల్వే అండర్ బ్రిడ్జిలు, ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే స్టేషన్ ఆధునీకరణతో పాటు ఎన్నో రకాల కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. రాజకీయ టూరిస్టుల ఎన్నికల సమయంలో వచ్చి టీడీపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో టికెట్లను సంపాదించి పోటీ చేసి ఓటమిని చవిచూసి జీర్ణించుకోలేకనే రకరకాల ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇకముందు బి.బి పాటిల్ పై ఆరోపణలు చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు వీరేష్, మడపతి చంద్రశేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

నాందేవ్ వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు





నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మీర్ఖాన్‌పేట గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్, యువ నాయకులు, కూలీ నాందేవ్ వివాహం శనివారం మాసన్‌పల్లి వెంకటాద్రి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట సర్పంచ్ జగదీశ్వర చారి, సీనియర్ నాయకులు అన్నారావు పంతులు, అల్లమయ్య కూలి రాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నారాయణఖేడ్ బీజేపీ పార్టీ ఇన్చార్జ్ మహారెడ్డి విజయ్ పాల్‌రెడ్డి కూడా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయనతోపాటు బీజేపీ మండలాధ్యక్షులు యెన్నం అనిల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ సేట్కార్ మరియు టీపీసీసీ సభ్యులు కే శ్రీనివాసు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండలాధ్యక్షులు తాహిర్, నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, నారా యణఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, కల్హేర్ మండలాధ్యక్షులు పోచన్నదేవదాస్, వెంకటేష్ షేట్ మాజీ సర్పంచ్ కొండల్‌రెడ్డి, బేగరి జైలు, హనుమాన్లు పటేల్, నతానియల్ తదితరులు, పాల్గొన్నారు.

గ్రామ ఉపసర్పంచ్ రాజు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సాయిలు, డాక్టర్ ప్రవీణ్, రిపోర్టర్ ప్రవీణ్, జాంగిర్ పటేల్, బాబా పటేల్, మాజీ వార్డు మెంబర్ ప్రవీణ్, ముప్పిడి శేఖర్, కూలి రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

నీలం మధుకు మద్దతుగా తరలిన పార్టీ శ్రేణులు





నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొల్లారం మున్సిపాల్టీ కాంగ్రెస్ శ్రేణులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో మెదక్ పట్టణానికి తరలి వెళ్లారు. దాదాపు 500 మంది పార్టీ కార్యకర్తలు కార్లలో తరలివెళ్లారు. ఈ ర్యాలీ కార్యక్రమాన్ని కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చంద్రారెడ్డి, చక్రపాణి, మోహన్ రెడ్డి, దిననాథ్, వెంకటయ్య, నర్సింహారాజు, భాస్కర్, బషీర్, శంకర్, లక్ష్మన్, దిగంబర్,అభిమానులు పాల్గొన్నారు.

జిన్నారం, గుమ్మడిదల : జిన్నారం, గుమ్మడిదల మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ మేరకు జిన్నారం మండలం నుంచి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు గుమ్మడిదల శ్రేణులతో కలిసి కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధు బృందంతో కలిసి మంత్రి కొండా సురేఖకు టోల్గేట్ సమీపంలో ఘన స్వాగతం పలికే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్, బొల్లారం మునిసిపల్ కౌన్సిలర్ వి.చంద్రరెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్య క్షులు శ్రీకాంత్‌రెడ్డి వడ్డేకృష్ణ, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, నాయకులు మాదారం కలాలి రాజు, తుల సీదాస్, వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అశోక్, జానాబాయి, కోర బోయిన లావణ్య, రాజు నరేష్, నరేందర్ తదితరులున్నారు.

మా బడికి రండి

- ఖమ్మంపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మునిపల్లి

'మా బడికి రండి.. ఐదేండ్లు నిండిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి' అనే కార్యక్రమాన్ని మండలంలోని ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పాఠశాల హెచ్ఎం ఖమ్రోద్దీన్ కోరారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐదేండ్లు నిండిన చిన్నారు తల్లిదండ్రులకు వేసవి సెలవుల కంటే ముందే ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నామన్నారు. పిల్లలను ప్రైవేట్ స్కూల్ కు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే జాయిన్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం, నాణ్యమైన విద్యతో పాటు, రెండు జతల బట్టలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజనం తదితర మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినయ్ కుమార్, గోపాల్, ప్రీతి, పీటీఎస్ యాదయ్య పాల్గొన్నారు.

జెడ్పీ వైస్‌చైర్మెన్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-జిన్నారం

సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిన్నారం మండల నాయక ఘనంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రేయోభిలాషులు ఆయన్ను కలిసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ సేవకై అహర్నిశలు కృషి చేసే తన ధైర్యం,స్థైర్యం అభిమానులు, శ్రేయోభిలాషుల చలవేనన్నారు.



రోడ్లు తవ్వేసి.. వదిలేశారు

- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం
- ప్రమాదం బారిన పడుతున్న ప్రజలు
- బొల్లారం బీజేపీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మిషన్ భగీరథ పేరుతో రోడ్లు తవ్వేసి.. ఆ గుంతలు పూడ్చకుండా వదిలేశారని దాంతో స్థానిక ప్రజలు ప్రమా దాల బారిన పడుతున్నారని బొల్లారం బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మండిపడ్డారు. శని వారం ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డులో బీహార్ రాష్ట్రానికి చెందిన బిట్టు యాదవ్ గుంతలో పడడంతో కాలు విరిగిందని.. వానికి మున్సిపల్ అధికారులే బాధ్యత వహించాలన్నారు. మున్సిపల్ అధికారులు రోడ్డు కాంట్రాక్టర్లలతో కుమ్మక్కై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తమ తీరు మార్చుకోవాలని ఆయన కోరారు.

బాధితుడికి ఆర్థిక సాయం..

గాయపడిన బిట్టు యాదవ్‌కి వైద్య ఖర్చులు కోసం ఆనంద్ కృష్ణారెడ్డి రూ.8వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల, మతాల కు అతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నట్టు గుర్తు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 21 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

9 మంది అభ్యర్థులు .. 10 నామినేషన్లు ..



నవతెలంగాణ-మెదక్

లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియలో భాగంగా మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి పోటీచేసేందుకు శనివారం మూడో రోజు 9 మంది స్వతంత్ర అభ్యర్థులు 10 నామినేషన్లు దాఖలు చేశారు. మెదక్ కలెక్టరేట్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నామినేషన్లను స్వీకరించారు. స్వతంత్ర అభ్యర్థులుగా గౌటి మల్లేష్, దుబాల శ్రీశైలం, కే. సత్యనారాయణ గౌడ్, చిక్కులపల్లి నవీన్, కొట్యూరు ప్రతాప్, గొంది భుజంగం, ఏ లక్ష్మణ్, బండపల్లి శ్రీనివాస్ ఒక్కో నామినేషన్ దాఖలు చేయగా, ఏ నాగమణి రెండు నామినేషన్లు వేశారు.

నేలరాలిన మామిడికాయ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని గ్రామాలలో దాదాపు 20 మామిడి తోటల వరకు ఉంటాయి. శుక్ర, శనివారము కురిసిన అకాల వర్షానికి ఈదురు గాలులకు మామిడికాయలు నేల రాలాయి. ఈసారి మామిడికాయలు పుష్కలంగా కాచాయని మామిడి తోట యజమానులు ఎంతో సంతోషించారు. మామిడికాయ దిగుబడితో మంచి లాభాలు వస్తాయి అనుకున్న తరుణంలో అకాల వర్షాలు గాలులతో ఒక్కసారిగా మామిడికాయలు రాలాయి. దీంతో ఎంతో నష్టం వాటిల్లిందంటూ మామిడి తోట యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.

వరి ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి

టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మెదక్

రానున్న రెండు రోజుల్లో తెలంగాణ జిల్లాల్లో వాతావరణ సమతుల్యతలతో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతుల పండించిన ధాన్యం, తడవకుండా, నష్టపోకుండా నివారణ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అకాల వర్షాల వల్ల తడవకుండా చర్యలు చేపట్టాలని, అదనపు టార్పలిన్లను అందుబాటులో పెట్టుకోవాలని, రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని, ఉన్నతాధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చినప్పుడు కొనుగోలు కేంద్రాల సమగ్ర సమాచారం కొనుగోళ్లు, రవాణా, చెల్లింపుల రిజిస్టర్లు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు.

సార్వత్రిక 10, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు




నవతెలంగాణ - మెదక్

ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే సార్వత్రిక 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సార్వత్రిక 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై డిఈఓ రాధాకిషన్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ అత్యంత జాగ్రత్తతో ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తు పై ప్రభావం చూపుతుందన్నారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలన్నారు. జిల్లాలో పదవ తరగతిలో 680 మంది విద్యార్థులకుగాను మెదక్, నర్సాపూర్, తూప్రాన్‌లో మూడు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్‌లో 1060 మంది విద్యార్థులకుగాను మెదక్(2), నర్సాపూర్(2), తూప్రాన్(1) మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది, విద్యుత్తు, త్రాగునీరు, రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, ఆర్టీసీ మేనేజర్ సుధా, పోస్టల్ అధికారి దౌలత్ భాషా, విద్యుత్ అధికారి మోహన్ బాబు, మెదక్ టౌన్ సిఐ దిలీప్ కుమార్, పరీక్ష సహాయ కమిషనర్ రామేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోతంశెట్టిపల్లిలో ఘనంగా పెద్దమ్మ విగ్రహ ప్రతిష్టాపన

హాజరైన రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి



నవతెలంగాణ- కొల్చారం

మండలంలోని పోతం శెట్టిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నూతనంగా నిర్మించిన ఆలయం వరకు శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో గణపతి హెూమం, జలాధివాసం తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్యతిథిగా రంగంపేట పీఠాధిపతి మదనానంద సరస్వతి స్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గడ్డమీది నర్సింలు ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముగిసిన శ్రీరామనవమి ఉత్సవాలు

సీతారాముల పల్లకి సేవ ఊరేగింపు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

గత వారం రోజులుగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా ముగిసాయి. శనివారం ఉదయం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో సీతారాముల విగ్రహాలను ఉంచి భాజా భజంత్రీలతో పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలకడంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ బాధ్యులు రాగం సిద్దేశ్వర్ శ్రీనివాస్ ఆలయ పూజారులు రామాచారి, రాకేష్ చారి భక్తులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో రెండు పశువులు మృతి



నవ తెలంగాణ-దౌల్తాబాద్ : సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి, దొమ్మాట గ్రామాలలో శనివారం ఉరుములు మెరుపులతో కురిసిన వడగండ్ల వానతో పాటు పిడుగులు పడడంతో గాజులపల్లి చెందిన దాసరి నర్సింలు సంబంధించిన ఎడ్లను ప్రతిరోజు మాదిరిగానే వ్యవసాయ క్షేత్రం వద్ద మేకులు నాటి ఉంచారు. పిడుగుపాటుతో ఎద్దు మృతి చెందింది. అదే మాదిరిగా దొమ్మాట గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి ఆవు కూడా మృతి చెందింది. మృతి చెందిన పశువుల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తోటి రైతులు ప్రభుత్వాని విజ్ఞప్తి చేశారు.

పురుగుల మందు సేవించి యువకుడి మృతి



నవతెలంగాణ- రాయపోల్

మైనర్ బాలికను ప్రేమించి ఫోక్స్ చట్టం ప్రకారం జైలుకు వెళ్లి వచ్చి మరో మైనర్ బాలికలను ప్రేమించి మళ్లీ ఫోక్సో కేసులో జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయంతో పురుగుల మందు సేవించి యువకుడు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం ముంగిస్ పల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల పరిధిలోని ముంగిస్ పల్లి గ్రామానికి చెందిన సూర్న సాయిబాబు (21) తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సాయిబాబు గత సంవత్సరం క్రితం అదే గ్రామం ముంగస్ పల్లిలో మైనర్ బాలికను ప్రేమించి ఇంట్లో నుంచి పారిపోయాడు. ఈ సంఘటనలో గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో సాయిబాబు మీద ఫోక్సో కేసు నమోదు కాగా జైలుకు వెళ్లి వచ్చాడు. సుమారు 20 రోజుల క్రితం వర్గల్ మండల్ గుంటిపల్లి గ్రామానికి చెందిన మరో మైనర్ బాలికను ప్రేమించినాడు. ఈ అమ్మాయి కూడా మైనర్ కావడంతో గౌరరం పోలీస్ స్టేషన్ లో మళ్లీ సాయిబాబుపై ఫోక్సో కేసు నమోదయింది. ఇట్టి విషయంలో గుంటిపల్లి బాలిక తల్లిదండ్రులకు సాయిబాబుకు గొడవలు జరిగాయి. దేనితో మళ్లీ ఫోక్సో కేసులో జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయపడి తీవ్ర మనస్తాపం చెంది శుక్రవారం అర్ధరాత్రి పురుగుల మందు సేవించాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిగా చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ యశోద ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మళ్లీ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి 1:00 గంటలకు మృతి చెందాడు. మృతుడి తండ్రి సూర్న పాపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.

అన్నదాతను ముంచిన అకాల వర్షాలు



నవతెలంగాణ నిజాంపేట

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొని రావడంతోనే అకాల వర్షాలు పడి అన్నదాతలను నిలువునా ముంచుతున్నాయి నిజాంపేట మండలం పరిధిలోని గ్రామాలలో శుక్ర, శనివారం అకాల వర్షాలు పడి అన్నదాతను నిలువునా ముంచినాయి. నిజాంపేట మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో వరి ధాన్యాన్ని రైతులు ఆరబెట్టారు, అకాల వర్షాలు పడి పూర్తిగా తడిసి ముద్దయినాయి. తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సబ్ మార్కెట్ యార్డులో సీసీ లేక మట్టి నేలపైనే వరి ధాన్యాన్ని ఆరబెట్టడంతో నీరు చేరి వడ్లు తడిసిపోయాయని సిసి వేసినట్లయితే బాగుండేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సిసి వేయించాలని, టార్పాలిన్ కవర్లను కూడా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

పెట్టుబడి కూడా రావడం లేదు



బక్కోళ్ల ఎల్లవ్వ, నిజాంపేట

మొన్నటి వరకు వడగండ్ల వానతో వడ్లు రాలిపోవడం జరిగిందని పంట పెట్టుబడి కూడా రావడం లేదని , ఇప్పుడు అకాల వర్షం రావడంతో వడ్లు తడిసినాయని తడిసిన వడ్లను ప్రభుత్వము వెంటనే కొనుగోలు చేయాలని కోరుతున్నాను.

సీసీ లేక పోవడంతో ఇబ్బందులు



ఒజ్జా రాములు, నిజాంపేట

నిజాంపేట సబ్ మార్కెట్ యార్డులో సీసీ లేక వడ్లు ఆరబెట్టాలంటే నేలపైనే ఆరబెట్టే పరిస్థితి. వర్షం నీరు చేరడంతో మట్టి నేలపైవడ్లు తడిసి ముద్దవుతున్నాయి. టార్పాలిన్ కవర్లు లేక కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం స్పందించి వెంటనే సరఫరా చేయాలని కోరుతున్నాను.

మెదక్‌కు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు









నవతెలంగాణ- కొల్చారం

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా మెదక్‌లో నిర్వహించిన సీఎం రేవంతర్ రెడ్డి భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కొల్చారం మండలంలోని పైతర, రంగంపేట, కోనాపూర్, మాందాపూర్, ఎనగండ్ల, వరిగుంతం, కొల్చారం, రాంపూర్, కిష్టాపూర్ తదితర గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ సామాజికవర్గానికి చెందిన నీలం మధు ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముత్తంగారి గోవర్ధన్, సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మరలి అనిల్, మాడబోయిన మల్లేశం, శివకుమార్, శేఖర్, భూమయ్య కార్తిక్ రాజు, ప్రవీణ్, మధుసూదన్ రెడ్డి, బండి మల్లేశం, జనార్దన్ రెడ్డి, బండి రమేష్, గొండ కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా మెదక్‌లో నిర్వహించిన సీఎం రేవంతర్ రెడ్డి బహిరంగ సభకు మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మెదక్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నందున పార్టీ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. మెదక్ నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేసినందుకు ప్రజలు ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షుడు నసిరుద్దీన్, ఎం ఎస్ ఎస్ ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, ఆకుల బాలయ్య, చల్మేటి నరేందర్, రజాక్ పల్లి కనకరాజు, కాకి రాజయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమావత్ వినోద్, రాజు నాయక్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మెదక్‌లో నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం భారీ సంఖ్యలో తరలివెళ్తున్నామన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వినోద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి బాబి, బీసీ సెల్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఫిషర్ మెన్ అధ్యక్షుడు సుధాకర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, వల్లూరు పట్టణ అధ్యక్షుడు స్వామి, నర్సంపల్లి పట్టణ అధ్యక్షుడు అన్వర్, సీనియర్ నాయకులు అఫ్సర్, రమేష్, జాని, హరీష్ యాదవ్, మల్లయ్య, శ్రీనివాస్, బాబర్, పెంటయ్య స్వామి, సాదక్, యాదగిరి, రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మెదక్ పట్టణానికి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. శనివారం నర్సాపూర్ నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. అంతకుముందు మంత్రి కొండ సురేఖ, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు హైదరాబాద్ నుంచి నామినేషన్ వేసేందుకు నర్సాపూర్ మీదుగా వెళ్తున్న సందర్భంగా వారిని నర్సాపూర్ పట్టణంలో ఆపి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు మంత్రి కొండా సురేఖను, ఎంపీ అభ్యర్థి నీలం మధుకు స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం మెదక్ బయలుదేరి వెళ్లారు.

గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక





నవతెలంగాణ-పాపన్నపేట

గురుకులాల ప్రవేశ పరీక్షలో పాపన్న పేటలోని శ్రీవిద్య పాఠశాల నుంచి 23 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ సుమన్, నిటలాక్షప్పలు తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వేరువేరు సంక్షేమ పాఠశాలలో ప్రవేశాల కోసం ఫిబ్రవరి 11న నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది. శ్రీవిద్య పాఠశాల నుంచి 26 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 23 మంది మొదటి లీస్టులోనే ఎంపికవడంతో పాఠశాల యజమాన్యం,, ఉపాధ్యాయులు అనురాధరెడ్డి, వసుంధర, విలాస్, షీలా, కుబేర్, విజయలు విద్యార్థులను అభినందించారు.

నవతెలంగాణ-నిజాంపేట

గురుకుల పాఠశాల (2024- 2025) ప్రవేశ పరీక్షలో మండల పరిధిలోని చల్మెడ ప్రాథమిక పాఠశాల నుంచి 19 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఎంపికైనందుకు ఆనందంగా ఉందన్నారు. గురుకుల పాఠశాలలో మంచి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. ఎంపికైన సమీక్ష అవంతి, అశ్విత, లహరి, శృతి, వైష్ణవి, నాగలక్ష్మి మహిత, నవనీత, హర్షిత, మైథిలి, నందిని, శృతి, భరత్ తేజ, కరుణాకర్ గౌడ్, అఖిల్, ప్రేమ్ కుమార్, రంజిత్ కుమార్, రామ్ చరణ్‌లను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు మోహన్, మమత, నవీన్ రత్నాకర్, శ్రీనివాస్, మమత తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కళాశాల వార్షికోత్సవ క్రీడలు



నవతెలంగాణ-మెదక్ టౌన్

చదువు మెదడుకు, క్రీడలు శరీరానికి, సాంస్కృతిక కార్యక్రమాలు హృదయానికి టానిక్ వలె పనిచేస్తాయని, ప్రతి విద్యార్థి వీటిలో తప్పక పాల్గొనాలని కళాశాల ప్రిన్సిపాల్ డా కె హుస్సేన్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా పీఈటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలను గత మూడు మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, చదరంగం, షటిల్ బ్యాడ్మింటన్, క్యారమ్స్, బాల్ బ్యాట్మెంటన్, టెన్నికాయిడ్, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్ మొదలైన క్రీడల్లో పోటీలు జరుగుతున్నాయి. ఈ క్రీడల్లో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఆయా క్రీడాంశాల ఇంచార్జి లెక్చరర్ల పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ ప్రారంభించారు. మరో రెండు రోజులు పోటీలు కొనసాగనున్నట్టు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు తెలిపారు. సాహిత్య, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో కూడా ఉపన్యాసము, వ్యాసరచన, చిత్రలేఖనం, దేశభక్తి గేయాలు, జానపద గేయాలు, రంగోలి మొదలైన పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీలు సోమవారం ముగియనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి త్వరలో జరగనున్న కళాశాల వార్షికోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు.

బీజేపీలోకి కేసీఆర్

- మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి
- ఇందిరాగాంధీని ప్రధాని చేసిన చరిత్ర మెదక్ కు ఉంది
- మెతుకుసీమలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- రాష్ట్రంలో 15 స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురబోతుంది
- ప్రజాసేవకుడైన కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలి
- కార్నర్ మీటింగ్‌లో మంత్రులు కొండా, పొంగులేటి, దామోదర



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా కేసీఆర్ వైఖరి మారలేదని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత దుకాణం బంద్ చేసుకొని బీజేపీలోకి వెళ్తారని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్ కు లేదన్నారు. నల్లధనాన్ని బయటకు తీసి ప్రజల ఖాతాల్లో వేస్తానని చెప్పిన ప్రధాని మోడీ ఒక్క రూపాయి వేయలేదని విమర్శించారు. అధానీ, అంబానీలతో కలిసిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని తెలియజేశారు. కలెక్టర్‌గా పనిచేసిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అవినీతి పరుడని విమర్శించారు. బడుగు బలహీనర్గాలకు చెందిన ప్రజాసేవకు అంకితమైన తల్లిదండ్రులు లేని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

కేసీఆర్ దుకాణం బంద్

దేశ బాగు కోసం గొప్పతాన్ని చాటడం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేశారని రెవెన్యూ, సమాచారం, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. రెండు సార్లు రాహుల్ గాంధీకి ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా మన్మోహన్ సింగ్‌ను ప్రధాని చేసిన ఘనత ఇందిరాగాంధీ కుటుంబానిది అని తెలిపారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని తెలిపారు. కేసీఆర్ ఇంటికి పోయి నాలుగు నెలలు అయినా ఇంకా సీఎం హెూదాలో ఉన్నా అనుకొని ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాతపెట్టినా ఇంకా ముఖ్యమంత్రి అనే భ్రమలో దొరలాగా మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్‌లో నుంచి 20 నుంచి 25 మంది ఎమ్మెల్యేలు వస్తారని కేసీఆర్ చెప్తున్నారని, కేసీఆర్‌ను ఏం నమ్మి ఆ పార్టీలోకి వెళ్తారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్ దుకాణం బంద్ అవుతుందన్నారు. కొద్ది రోజుల్లో కేసీఆర్ బీజేపీలో చేరుతారని తెలిపారు. బిజెపి తెలంగాణకు చేసిందేమి లేదని, బీఆర్ఎస్, బిజెపికి ఓటు వేస్తే మురికి కుంటలో వేసినట్లే అని వ్యాఖ్యానించారు.

15 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుంది

రాష్ట్రంలో 15 స్థానాలు కాంగ్రెస్ గెలువబోతుందని రాష్ట్ర వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల స్వేచ్ఛ లేని దోపిడీ పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలను నిలబెట్టుకున్నారన్నారు. రైతు మద్దతు ధరకు చట్టబద్ధత, పనికి ఆహార భద్రత, 30 లక్షల ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. ఇందిరాగాంధీని ఆదరించి ప్రధాని చేసిన చరిత్ర మెదక్‌కు ఉందని, ఈ ఎన్నికల్లో మెతుకుసీమలో మళ్లీ కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఎవరడ్డొచ్చినా ఊరుకునేది లేదు

25 ఏళ్ల క్రితం మెదక్ పార్లమెంట్ నుంచి ఇందిరాగాంధీ పోటీ చేసి గెలిచి ప్రధాని అయ్యారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గుర్తుచేశారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిపించుకోవాలని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఎవరు అడ్డొచ్చినా ఊరుకునేది లేదని, ఉషారుతో ఆట ఆడుదామని పిలుపునిచ్చారు.

సీఎంకు పాదాభివందనం:

బీసీ బిడ్డకు ఇందిరాగాంధీ నిలిచిన గడ్డపై పోటీ చేసేందుకు టిక్కెట్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి పాదాభివందనం అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పేర్కొన్నారు. బడుగు బలహీవర్గాలకు చెందిన బిడ్డకు మెదక్ పార్లమెంట్ సీటు సీఎం ఇచ్చారన్నారు. తమ విలువైన ఓటును వేసి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని అభ్యర్థించారు. అన్ని నియోజకవర్గాల ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేస్తానని తెలియజేశారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ- వెల్దుర్తి : బీఆర్ఎస్ పాలనలో ఆదరణ కరువై వారి పరిపాలనలో విసుగు చెంది కార్యకర్తలు మొదలుకొని బడా నాయకుల వరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మానేపల్లి గ్రామానికి చెందిన వంగల పెద్దశంకర్ గౌడ్, మైసా గౌడ్, శేఖర్ రెడ్డితోపాటు మరికొంతమంది టీపీసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు.

గ్రామ దేవతలను దర్శించుకున్న హరీష్ రావు

నవతెలంగాణ-గజ్వేల్: మండలం అనంతరావుపల్లిలో నూతనంగా నిర్మాణమైన మాంకాలమ్మ, పోచమ్మ, దుర్గమ్మ గుడి నిర్మాణాలతోపాటు బోనాల మహెూత్సవానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరై గ్రామ దేవతలను దర్శించుకున్నారు.ప్రజ్ఞాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ దేవాలయ బోనాల పండుగ సందర్భంగా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, జెడ్పిటిసి మల్లేశంపాల్గొన్నారు.

గజ్వేల్‌లో భారీ మెజార్టీ తీసుకొస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

వచ్చే నల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చాటాలని కాంగ్రెస్ అభ్యర్థి మధుకు నియోజకవర్గం భారీ మెజార్టీ తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ నేత అజ్గర్ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీలం మధు విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు సైనికులాల పని చేయాలన్నారు. నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. పది సంవత్సరాల్లో గజ్వేల్ ప్రాంతంలో బీజేపీ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు.

దుకాణ సముదాయానికి నిధులు మంజూరు చేయాలి

- మంత్రికి వినతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలోని కరీంనగర్ రోడ్డు వైపు ఖాళీ స్థలంలో దుకాణ సముదాయం నిర్మించుటకు రూ. 2 కోట్ల నిధులను మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎంపీపీ లకావత్ మానస, ఎంపీటీసీ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం కరీంనగర్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నికల కోడ్ ముగియగానే రూ. 2 కోట్లు నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవసాని నిర్మల నరసింహారెడ్డి, ఎంపీటీసీలు బొమ్మగాని శ్రీనివాస్, జయలక్ష్మి, పిట్టల శ్రావణి, పోతరం ఎస్ మాజీ సర్పంచ్ బత్తిని సాయిలు తదితరులు పాల్గొన్నారు .

మెదక్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు







నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు నామినేషన్‌కు సిద్దిపేట డీసీసీ కార్యాలయం నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు తరలివెళ్లారు. పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, డీసీసీ ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్యవర్మ, ఎస్‌సీఐ రాష్ట్ర సమన్వయకర్త దాసరి రాజు ఆధ్వర్యంలో సుమారు వంద వాహనాలలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీల పథకాలతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయమన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజాస్వామ్యం, ప్రజలకు స్వేచ్ఛ దొరుకుతుందన్నారు. మధుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి సిద్దిపేట పట్టణం నుంచి టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలతో కలిసి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించరని, మళ్ళీ అదే చరిత్ర పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో 15 ఎంపీ స్థానాలు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వేయార్ నిర్మాణ సమయంలో రైతులకు రావాల్సిన పరిహారం చెల్లింపు విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, చందు, దిలీప్ కుమార్, వెంకటరెడ్డి, వీరారెడ్డి అఖిల్ గౌడ్ ప్రకాష్ రాజు విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ -నంగునూరు

మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి నంగునూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో 15 ఎంపీ స్థానాలు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. పది సంవత్సరాల మోదీ పరిపాలనలో దేశంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ స్థాపించిన సంస్థలని మోదీ అమ్మేసి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటికరణ చేసి వ్యాపారులకు దోచిపెట్టారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ వేరువేరు కాదని, పార్టీలు వేరైనా వాటి ఆత్మ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్ నాయకులు రాగుల కృష్ణ, అనరాజు నాగరాజు, గౌర బోయిన సంపత్, చింటూ తదితరులు వెళ్ళారు.

మాజీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు 74వ జన్మదినం వేడుకలను టిడిపి నాయకులు శనివారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఒక్క గొప్ప విజన్‌తో టెక్నాలజీపరంగా హైటెక్ సిటీ, సైబరాబాద్ వంటివి నిర్మించి నిరుద్యోగులకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాడని కొనియాడారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని నేటికి రాష్ట్రంలో ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు వరయోగుల శ్రీనివాస్, మండల కార్యదర్శి బత్తుల శంకర్, ఉపాధ్యక్షులు ఆకుల వెంకటేష్, నాయకులు నర్సిరెడ్డి, రాజ్ కుమార్, ఎండి హసన్ తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు మండలంలో ఆకాల వర్షం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షాలకు చేతికొచ్చిన వరి పంటకు నష్టం వాటిల్లింది. గాలి దుమారంతో కురిసిన వానతో మామిడికాయలు నేలరాలాయి. ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి పోయింది.

ఆశ్వవాహనంపై ఊరేగింపు



నవతెలంగాణ-బెజ్జంకి

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఆలయ భక్త బృందం శనివారం లక్ష్మీనరసింహ స్వామిని ఆశ్వవాహనంపై ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ప్రజలు దర్శించుకున్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అక్కరవేణీ పోచయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

వీర హనుమాన్ శోభాయాత్రకు విరాళం



నవతెలంగాణ-గజ్వేల్

పట్టణంలో ఈ నెల 23వ తేదిన నిర్వహించే వీర హనుమాన్ విజయోత్సవ శోభయాత్రలో బాహుబలి ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఊరేగించనున్నారు. ఈ శోభాయాత్ర నిర్వహణకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, సిద్దిపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ ఆధ్వర్యంలో రూ 30 వేల విరాళం అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. హనుమాన్ మాలదారులు అందరూ ఈ శోభయాత్రలో పాల్గొంటారని తెలిపారు.

మద్దూరు హనుమాన్ ఆలయంలో హెూమం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో హనుమాన్ మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో శనివారం హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ స్వాములు, పాల్గొన్నారు.

మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు విజయం ఖాయం

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు విజయం ఖాయమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం మెదక్ పార్లమెంటు స్థానానికి నామినేషన్ వేస్తున్న నీలం మదుకు మద్దతుగా గజ్వేల్ నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులను తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలు లేరన్నారు. మెదక్ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెదక్ పార్లమెంటు విజయం ఖాయమన్నారు. నామినేషన్ కొచ్చిన వేలాదిమంది కార్యకర్తలను పరిశీలిస్తే మధు విజయాన్ని ఎవరు ఆపలేరని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు జరుగుతుందన్నారు. అదేవిధంగా త్వరలోనే రైతులకు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించడంతో రైతుల్లో సంతోషం వ్యక్తమవుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెదక్ పార్లమెంటు ఇన్చార్జి ప్రమోద్ కుమార్, నాయకులు నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి, గాడి పల్లి భాస్కర్, నక్క రాములు గౌడ్, రాజు, అజ్గర్, పరుచూరి రాజు, వహీద్, విట్టల్, నాగరాజు గౌడ్, అనూఫ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రవీందర్ గౌడ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

దేశంలో అతి పురాతన వృత్తులలో కల్లుగీత కార్మిక వృత్తి ఒకటని రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తాటి చెట్లు ఈత చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కల్లుగీత కార్మిక కార్పొరేషన్ సేఫ్టీ మోకులు అందించేందుకు రూ. 1000 కోట్లు కేటాయించాలన్నారు. తాటి చెట్టు పై నుంచి పడి చనిపోతే గీత కార్మికులకు గుది బండగ మారిన మెడికల్ బోర్డు నిబంధనలు వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల అంజయ్య, తాళ్లపల్లి లక్ష్మణ్, ఎల్లయ్య, పెద్ద రవి పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుకు బుద్ధి రాలేదు



నవతెలంగాణ-నంగునూరు

దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాచి వాత పెట్టినా బీజేపీ అభ్యర్థి రఘు నందన్ రావుకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి స్వగృహంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. రోడ్డు షోలో మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడిన నిరాదరణ వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. బీజేపీ మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను చెప్పకుండా కేసీఆర్, హరీష్ రావులపై విమర్శలు చేస్తే ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రఘునందన్ రావు ఏడు సార్లు జరిగిన ఎన్నికల్లో హరీష్ రావు అభివృద్ధి చేశాడనే ప్రజలు పట్టం కట్టారన్నారు. జరుగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అత్యధిక ఓట్లతో విజయం సాధించిండం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య,సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, తాజా, మాజీ సర్పంచ్ కమలాకర్ రెడ్డి, ఎంపీటీసీ శనిగరం బాబు, బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి, మల్లేశం హాజరైనారు.

కాంగ్రెస్ రావడంతోనే తెలంగాణలో కరువు



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి రావడంతోనే కరువు విలయతాండవం చేస్తుందని ఎంపిటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్, మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌లు అన్నారు. శనివారం వారు దామరకుంటలో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో మెదక్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి విజయ దుందుభి మోగించటం ఖాయమన్నారు. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో సాగు నీరు లేక కరెంటు లేక రైతుల పోలాలు నెర్రలు పారుతున్నాయన్నారు. మరో సారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే పరిస్థితులలో ప్రజలు లేరన్నారు. తిరిగి ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో దామరకుంట తాజా మాజీ సర్పంచ్ మాదరి గాయత్రి బాలనర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ పత్తి అంజనేయులు యాదవ్, తదితరులున్నారు.

మేకలు దొంగతనం చేసేన నిందితులు అరెస్టు

- తొగుట సీఐ ఎస్.కె లతీఫ్



నవతెలంగాణ-తొగుట

మేకలు దొంగతనం చేసే నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండుకు పంపించామని సీఐ ఎస్.కె లతీఫ్ తెలిపారు. తొగుట కార్యాలయంలో సిఐ ఎస్‌కె లతీఫ్ శనివారం విలేకరులతో మాట్లాడారు. తెల్లవారు జామున అందజ 4 గంటలకు తొగుట ఎస్ఐ బి. లింగం, సిబ్బంది కలిసి చందాపూర్ కోల్గురు టీ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఏపీ 09, ఏక్యూ 4198 నెంబర్ గల మారుతి ఆల్టో కార్ అనుమానస్పదంగా కనిపించిందన్నారు. పోలీసులను చూసి పారి పోయేందుకు ప్రయత్నించగా వారిని ఎస్ఐ పట్టుకొని విచారించగా అసలు విషయం బయటపడిందన్నారు. మహమ్మద్ నసీరుద్దీన్, మహమ్మద్ షాదుల్ అలియాస్ భుజాంగు, మజీద్ పల్లి సురేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ఇరువురు అరికెల మల్లే శం, వాన్కర్ శ్రీనివాస్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. కూలీ పనులు చేస్తున్న వీరందరూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపా దించాలనే దురుద్దేశంతో మేకలు, గొర్రెల షెడ్లలో గొర్లను దొంగలించి వాటిని ఎక్కడైనా అమ్ముకొని జల్సాలు చేద్దామని నిర్ణయించుకున్నారు. మహమ్మద్ నసీరొద్దీన్, మొహమ్మద్ షాదుల్, మజీద్ పల్లి సురేష్‌లు కలిసి గ్రామాలలో తిరుగుతూ ఎక్కడైనా గొర్ల, మేకల షెడ్లు కనిపిస్తే అందులో నుంచి గొర్రెలు, మేకలను దొంగలించి వారి కారులో వేసుకుని తూఫ్రాన్‌లో అరికెల మల్లేశం, వాన్కారి శ్రీనివాసలకు అప్పగిస్తారు. వాటిని వారిద్దరూ మార్కెట్లో అమ్మగా వచ్చిన డబ్బులు ఒకరి వద్ద నిల్వ పెట్టుకొని ఎక్కువ మొత్తంలో జమ అయిన తర్వాత ఐదు భాగాలుగా పంచుకుంటారని తెలిపారు. ఇందులో భాగంగానే అదేవిధంగా శనివారం వేకువ జామున గజ్వేల్ వైపు ఎక్కడైనా గొర్ల, మేకల షెడ్లు కనిపిస్తే వాటిలో నుంచి మేకలను దొంగలించేందుకు నసీరుద్దీన్, షాదుల్, మజీద్ పల్లి సురేష్‌లు కారులో వస్తూ కొల్గురు "వై" జంక్షన్ వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, మేకలను దొంగతనం చేసి అమ్మగా వచ్చిన డబ్బులు రూ. 72 వేలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అరెస్టు చేసిన ముగ్గురిని జ్యుడీషియల్ రిమాండుకు పంపించినట్లు పేర్కొన్నారు. మిగతా ఇద్దరూ నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. కేసు పరిశోధన కొనసాగుతుందని, త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ బీ.లింగం, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

షీ టీమ్ అదుపులో యువతీ, యువకులు

నవతెలంగాణ-గజ్వేల్ :

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని షీటీం బృందం పలుచోట్ల తనిఖీలు నిర్వహించినట్లు తెలుస్తుంది. శనివారం రైల్వే స్టేషన్, పాండవుల చెరువు, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, అర్బన్ పార్కు తదితరచోట షీ టీమ్ల బృందం పర్యటించగా రైల్వే స్టేషన్ సమీపంలో రెండు యువ జంటలు కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు రప్పించినట్లు తెలుస్తుంది. షీటీం ప్రశ్నించగా సమీప బంధువులమని అన్నాచెళ్లల్లమని షీటీంకు వివరించారు. దీంతో షీ టీమ్ బృందం సంబంధిత కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్లు తీసుకొని సమాచారం ఇచ్చి గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు రప్పించారని తెలిసింది. అయితే రైల్వే స్టేషన్ సమీపంలో ఇక్కడ ఏం చేస్తున్నారని షీటీం ప్రశ్నించగా రీల్స్ చేస్తున్నామని వారికి సమాధానం ఇచ్చారు. ఇందులో యువతీ యువకులకు బంధుత్వం లేదని వేర్వేరు సామాజిక వర్గాలకు చెందిన యువతీ యువకులు రీల్స్ చేస్తున్నట్లు షీ టీమ్ విచారణలో తేలింది.

అకాల వర్షంతో అన్నదాతలు ఆగం



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో కురుస్తున్న అకాల వర్షంతో అన్నదాతలు ఆగమవుతున్నారు. రైతులు కష్టపడి పండించి చేతికి వచ్చిన వరి ధాన్యం తడవడంతో ఆందోళన చెందుతున్నారు. శుక్ర, శనివారం సిద్దిపేట నియోజకవర్గంలో చిన్నకోడూరు, నంగునూరు, సిద్దిపేట మండలాలలో మోస్తారు వర్షం కురిసింది. ధాన్యాన్ని అమ్ముకోవడానికి వివిధ మార్కెట్ యార్డులకు తీసుకువచ్చిన ధాన్యం అకాల వర్షంతో తడిసి ముద్దయిపోయింది. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం కొట్టుకొని పోయింది. ప్రభుత్వం కొనుగోలు చేసి మిల్లుకు తరలించడానికి సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు కూడా తడిసిపోయాయి. అమ్మడానికి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని రైతులు వర్షం నుంచి కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లను కూడా కపినప్పటికీ వర్షం నీరు ధాన్యం అడుగుభాగంలో నుంచి వెళ్లడంతో ధాన్యం తడిసింది. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. నీటిలోపల కొట్టుకుపోతున్న వరి ధాన్యాన్ని చీపుర్లు, చేతి దోసీలతో కాపాడుకోవడానికి రైతులు చేసిన ప్రయత్నాలు వారి తిప్పలను చూపిస్తున్నాయి.



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-నంగునూరు

అకాలంగా కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్,సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు మండలం సిద్దన్నపేట మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యాన్ని వారు పరిశీలించి, రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో మొదటి మొగిలి పురుగు సోకి పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని తెలియజేశారు. సాగునీరందక మరింత నష్టం వాటిల్లిందని వాపోయారు. చివరికీ అకాల వర్షాలతో ధాన్యం తడిసి పోయిందన్నారు.అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఎంపీటీసీ బెదురు తిరుపతి, భాస్కర్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని మృత్యువాత పడ్డ రైతు



నవ తెలంగాణ-రాయపోల్ : ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఒక రైతు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. కామారెడ్డి రైల్వే పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన మంగలి నర్సింలు (50) సెలూన్ షాప్ నడుపుతూ, తనకున్న వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. శనివారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పశువులకు నీళ్ల తాగించడానికి వెళ్లాడు. గేదెలను తీసుకెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రైల్వే పట్టాలపై జారి పడిపోయాడు. అదే సమయంలో సిద్దిపేట నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న రైలు రావడంతో నర్సింలును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నర్సింలు అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే సమాచారం తెలుసుకున్న స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో కామారెడ్డి రైల్వే పోలీస్ ఎస్ఐ తావ్ నాయక్, మల్కాజ్‌గిరి రైల్వే పోలీస్ ఎస్ఐ రాజు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కామారెడ్డి రైల్వే పోలీస్ ఎస్ఐ తావ్ నాయక్ తెలిపారు.

అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ రైసును పట్టుకున్న పోలీసులు

41 క్వింటాళ్ల స్వాధీనం..

నవ తెలంగాణ -సిద్దిపేట అర్బన్



ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న సుమారు 41 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ మరియు త్రీ టౌన్ పోలీసులు శనివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ ధర్మకాండ వద్ద బొలెరో వాహనంలో సిద్దిపేట హరీష్‌రావు నగర్ కు చెందిన మహమ్మద్ షారుక్ పిడిఎస్ రైస్ తరలిస్తున్నాడన్న నమ్మదగిన సమాచారంతో టాస్క్ ఫోర్స్ మరియు త్రీ టౌన్ పోలీసులు వెళ్లి వాహనం మరియు రైస్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ లు మాట్లాడుతూ ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా ఉదయకుమార్



నవతెలంగాణ-గుమ్మడిదల

జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శిగా గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు చెన్నం శెట్టి ఉదయ్‌కుమార్‌ని నియమించారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడు తూ.. పనిచేసే ప్రతీ కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ న్యాయ ంం చేస్తుందన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్ప గించిన జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డికి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షు డు శివాజీ పాటిల్‌కు, గుమ్మడిదల మండల నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలి పారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని.. మెదక్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కల్హేర్, బిబిపేటలో బీజేపీ బూత్ కమిటీ సమావేశం



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కల్హేర్, బీబీపేట్ గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు అలే భాస్కర్ రాజ్ హాజరై మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి బీ.బీ పాటిల్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడి లాగా పని చేయాలని సూచించారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించి ఓటు అడగలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కోటలె రజినీకాంత్, మండల కో ఆర్డినేటర్లు గొల్ల నగేష్ యాదవ్, ఎం. నాగిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఆల్లాపురం రాజు, మండల ప్రధాన కార్యదర్శులు సతీష్, చంద్రయ్య, సీనియర్ నాయకులు సంగమేశ్వర్ రావు, బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంఛార్జిలు పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా అయ్యప్ప



నవతెలంగాణ-మునిపల్లి

బీజేపీ ఓబీసీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షునిగా మండలంలోని మల్లికార్జున్‌పల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి నియమిత ులయ్యారు. ఈ మేరకు ఆయనకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం అయ్యప్ప స్వామి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, తనకు సహకరించిన బీజేపీ మండలాధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి రామ్ రఘ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. కాగా తాను గతంలో మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా చేసినట్టు గుర్తు చేశారు.

బెల్టు షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు

మద్యం బాటిల్స్ స్వాధీనం

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గట్లమల్యాల గ్రామానికి పోగుల సతీష్ తన ఇంటిలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాపు నడుపుతున్నాడు. సమాచారం మేరకు శనివారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్, రాజగోపాలపేట పోలీసులు కలసి రైడ్ చేసి 36.920 లీటర్ల బీర్లు విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. రాజగోపాలపేట పోలీసులు కేసు నమోదు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఇండ్లలో, హెూటళ్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు. జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దోపిడిదారులకు అధికారుల వత్తాసు..!



తోటపల్లి మాజీ వార్డ్ సభ్యుడు శంకర్ ఆరోపణ

నవతెలంగాణ-బెజ్జంకి

మోయతుమ్మెద వాగు ఇసుకను ఇష్టారీతిన తోడుకుంటూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న దోపిడీదారులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని మాజీ వార్డ్ సభ్యుడు నాంపల్లి శంకర్ శనివారం ఆరోపించారు.మండల పరిధిలోని మోయతుమ్మెద వాగు ఇసుకను రవాణదారులు ఎన్నడూ లేని విధంగా దోపిడి చేస్తూ విచ్చలవిడిగా తోటపల్లి గ్రామ శివారులో అక్రమ నిల్వలేర్పాటు చేసుకుంటూ ఇతర ప్రాంతాలకు భారీ వాహనాల్లో తరలిస్తున్నారని శంకర్ అసహనం వ్యక్తం చేశారు.

గురుకుల ఫలితాల్లో వివేకానంద విద్యాలయం హవా

ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం

నవతెలంగాణ - దౌల్తాబాద్



తెలంగాణ ప్రభుత్వం ఐదవ తరగతి చదివేందుకు నాలుగో తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాత పరీక్షలను నిర్వహించింది. మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని వివేకానంద విద్యాలయం నుండి పదిమంది విద్యార్థి, విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పురుషోత్తం అన్నారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో చేరేందుకు మా పాఠశాల నుంచి సిద్దిపేట జిల్లాలోని పలు గురుకుల విద్యాలయాల్లో సీట్లను సాధించిన కర్ల నవదీప్ (మాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడి గురుకుల పాఠశాల దౌల్తాబాద్), వనం నిఖిల్ కుమార్, సున్నపు అభినవ్ (హబ్సిపూర్), విస్కావత్ బాల్ సింగ్ (మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల దౌల్తాబాద్), ఆయిషా , గజ్వేన్కర్ మధుశ్రీ(మాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ వెనుకబడిన బాలికల గురుకుల పాఠశాల దుబ్బాక మొండి చింత) , నిచిత (సిద్దిపేట), డి సౌమ్య (వర్గల్), జె రజిత (సిద్దిపేట) ఎంపికయ్యారు.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

నవ తెలంగాణ - సిద్దిపేట



కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, నియోజకవర్గ పార్లమెంటు ఎలక్షన్ ఇంచార్జ్ మక్సూద్ అహ్మద్ , పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ లు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి నామినేషన్ వేస్తున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రాహుల్ గాంధీ ప్రధాని ఖచ్చితంగా అవుతారని అన్నారు. ప్రధాని మోడీ సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యుల నడిచారని అన్నారు. నీలం మధుకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల యాదగిరి, ముద్దాం లక్ష్మీ, కౌన్సిలర్ సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, రియాజ్, మీసం నాగరాజు, తప్పెట శంకర్, బర్మా రామచంద్రం, రాములు, అంజిరెడ్డి, గయాజుద్దీన్, వహాబ్, రషీద్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

వివరాలు వెల్లడించిన సిద్దిపేట సీపీ. అనురాధ

నవ తెలంగాణ -సిద్దిపేట అర్బన్

తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకుని సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 9 పోలీస్ స్టేషన్ల పరిధిలో 30 ఇండల్లో దొంగతనాలు చేసిన నిందితులను పట్టుకుని కోర్టులో హాజరుపరిచినట్లు సిద్దిపేట సీపీ. డాక్టర్ అనురాధ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం చందర్ నాయక్ తండాకు చెందిన నగేష్ రాథోడ్, బలరాం జాదవ్, పుండలిక్ జాదవ్, జైరామ్ జాదవ్ కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల తండా కు చెందిన కెతావత్ రాజు తాళం వేసిఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకుని 3 నెలల నుండి సిద్దిపేట జిల్లాలో 30 దొంగతనాలతో పాటు, సిరిసిల్ల జిల్లా పరిధిలోని గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సున్నపు కరుణాకర్ ఇంట్లో 2లక్షల రూపాయల బంగారు, వెండి వస్తువులను ఎత్తుకెళ్లినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు తోగుట సీఐ ఎస్.కె. లతీఫ్, అడిషనల్ సీఐ సీ హెచ్. ముత్యంరాజు ఆధ్వర్యములో పోలీసులు శనివారం ఉదయం తొగుట మండలం రాంపూర్ గ్రామ పరిధిలోని వాగుగడ్డ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు చేపట్టారని అన్నారు... అనుమానాస్పందంగా ఉన్న వారిని పట్టుకుని విచారించగా అసలు విషయం బయటపడిందన్నారు. మొత్తం ఐదు మంది ముఠా సభ్యులలో నలుగురిని అదుపులోకి తీసుకున్నామని, ఒకరు పరారీ లో ఉన్నారని సీపీ తెలిపారు. వారిని విచారించగా తాము జనవరి నుండి దొంగతనాలు చేస్తున్నామని, వచ్చిన బంగారు, వెండి నగలను పంచుకున్నామని అంగీకరించినట్లు సీపీ తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితుల నుండి 40.6 తులాల బంగారు నగలు, 55 తులాల వెండి నగలతో పాటు, 04 బైక్ లు, రెండు ఐరన్ రాడ్ల తో పాటు 33 లక్షల 50 వేల 600 రూపాయలు రికవరీ చేసినట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితుల పై గతంలోను పలు కేసులు, నాన్ బెయిల్ వారెంట్లు ఉన్నాయని సీపీ తెలిపారు. కేసు నమోదు చేదనలో ప్రతిభ కనబరిచిన బృందం సభ్యులకు సీపీ రివార్డును అందజేసి అభినందించారు.

ఇద్దరు దొంగల అరెస్ట్

రాత్రి సమయంలో ఇండ్ల తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీపీ. అనురాధ తెలిపారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 13న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ములకలపల్లి వెంకన్న ఇంట్లో దొంగలు పడి బంగారు నగల తో పాటు, 50వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లారన్న పిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి పర్యవేక్షణలో గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి ల ఆధ్వర్యంలో గజ్వేల్ సీఐ సైదా, ముత్యంరాజు లతో కలిసి సీసీ కెమెరాల ద్వారా దొంగలను గుర్తించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం పిపర్వ గ్రామానికి చెందిన షరీఫ్, తవాబ్ లుగా గుర్తించి వారిని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి రెండున్నర తులాల బంగారు చైన్ తో పాటు, 2 బంగారు ఉంగరాలు, 2 జతల బంగారు కమ్మలు మొత్తం ఆరున్నర తులాల బంగారంతో పాటు, రూ. 27 వేల రూపాయలు, బైక్ ను స్వాధీనం చేసుకొని నిందితులిద్దరిని జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు.



బాలుడి కిడ్నాప్ కేసును మూడు గంటల్లోనే చేదించిన పోలీసులు

- పాఠశాలకు వెళ్లిన బాలుడు కిడ్నాప్
- 15 లక్షలు ఇవ్వమంటూ డిమాండ్
- బాలున్ని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



నవతెలంగాణ-మర్కుక్

పాఠశాలకు వెళ్లిన బాలుడిని గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంఘటన శుక్రవారం మర్కుక్ మండలం కరకపట్ల గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి మీడియా సమావేశంలో వివరాలు తెలియజేశారు. మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో ఆస్పిరో ఫార్మాలో గత 8 సంవత్సరాల నుంచి బీహార్‌కు చెందిన తబ్రీజ్ ఆలం పనిచేస్తున్నాడు. అతనికి ముగ్గురు కుమారులు అందులో పెద్ద కుమారుడు తావిద్ ఆలం (7) కర్కపట్ల గవర్నమెంట్ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే ఉదయం 9 గంటలకు స్కూలుకు వెళ్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్ళినాడు. కానీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు కూడా ఇంటికి రాకపోయేసరికి బాలుడి తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. తన కొడుకుతో ఉదయం స్కూలుకు వెళ్లిన విద్యార్థులను తన కొడుకు గురించి అడగగా ఉదయం 9:30 సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి మీ కొడుక్కి చెప్పులు కొనిస్తానని చెప్పి తనతో పాటు తీసుకువెళ్లినారని చెప్పగా బాలుడి తల్లిదండ్రులు నాలుగు గంటలకి మర్కుక్ పోలీస్ స్టేషన్‌కి వచ్చి తావిద్ అలంను ఎవరో గుర్తు తెలియని వ్యక్తి కిడ్నాప్ చేశాడని ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎస్ఐ మర్కుక్ మధుకర్ రెడ్డి, వెంటనే కరకపట్ల గ్రామానికి వెళ్లి చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను చూసి ఒక గుర్తు తెలియని దాదాపు దాదాపు 20 సంవత్సరాల వయస్సున్న వ్యక్తి చిన్న బాలుడిని భుజం మీద చేయి వేసి తీసుకువెళుతున్నట్టుగా గుర్తించడం జరిగింది. తర్వాత వెంటనే పిల్లాడి తండ్రికి ఒక కొత్త నెంబర్ నుంచి ఫోన్ వచ్చిందని, తన కొడుకును కిడ్నాప్ చేయడం జరిగిందని, విడుదల చేయాలంటే రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. దీనిపై వెంటనే మర్కుక్ ఎస్ఐ ఆధ్వర్యంలో ఒక టీమ్, గజ్వేల్ రూరల్ సిఐ ఆధ్వర్యంలో మరో టీమ్‌ఏర్పాటు చేసి. హైదరాబాద్ టాస్క్ ఫోర్స్, రైల్వే పోలీస్ సహకారంతో సాంకేతిక ఆధారాల ద్వారా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర నిందితులను పట్టుకొని బాలుడిని రక్షించి సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. బీహార్ రాష్ట్రానికి చెందిన అనూప్ చౌదరి (21), జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన చందన్ కుమార్ దాస్ 18) అస్సాం రాష్ట్రానికి చెందిన మేఘనాథ్ కర్మాకర్ (18) లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడైన అనూప్ చౌదరి బాలుడి తండ్రి వద్ద గత ఎనిమిది నెలల క్రితం పని చేశాడని తెలిపారు. అప్పట్లో అతను ఇతనికి కొంత కొంత డబ్బు బాకీ పడడం జరిగింది. ఎన్నిసార్లు అడిగినా కానీ ఇవ్వకపోయేసరికి అతన్ని ఎలాగైనా భయపెట్టాలని ఉద్దేశంతో తన కొడుకును కిడ్నాప్ చేశారు. దానితోపాటు రూ.15 లక్షలు డిమాండ్ చేయడం జరిగింది. కిడ్నాప్ చేసి బస్సులో ఎక్కి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ఉదయం 11:30 సమయం వరకు చేరుకున్నారు. అక్కడే అతనికి నిందితులు మరో ఇద్దరు కలవడంతో కిడ్నాప్ గురించి వారికి చెప్పి రూ.15 లక్షలు వచ్చిన తర్వాత ముగ్గురం పంచుకుందామని చెప్పడంతో వారు కూడా అతనికి సహకరించారు. ఈ కేసును మూడు గంటల్లో చేదించిన గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి సిబ్బంది నరసింహ, సాయి, రాజిరెడ్డిలను కమిషనర్ అభినందించి, నగదు రికార్డు అందజేయడం జరిగిందన్నారు.

సర్కారు దవాఖానాలో.... సౌకర్యాలు కరువు

మంత్రి చెప్పిన మారని.. సూపరింటెండెంట్ తీరు

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రమైన సర్కారు దవాఖానాలో సౌకర్యాలు లేక రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 50 పడకల ఆసుపత్రిలో రోగులకు కనీస వసతులు లేక సతమతమవుతున్నారు. ఆసుపత్రిలో ఖాళీ బెడ్ల మీద బెడ్ షీట్లు పెట్టి రోగులు ఉన్నచోట బెడ్లమీద బెడ్ షీట్ వేయకుండా రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు . ఆస్పత్రిలో అన్ని రకాల వసతులు కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించిన సూపరింటెండెంట్ లో ఇలాంటి మార్పు రాలేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి పర్యవేక్షణ లేకపోవడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు సౌకర్యాలు లేక సతమతమవుతున్నారు. నిత్యం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వేలాది మంది వైద్యం కోసం వస్తుంటారు. ఆస్పత్రిలో సరైన సౌకర్యాలు కల్పించాలని , వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చే రోగులు డిమాండ్ చేస్తున్నారు.

ఆస్పత్రిని సందర్శించిన సిపిఐ నాయకులు

హుస్నాబాద్ సర్కార్ దవాఖానాను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ సందర్శించారు. ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు అందించే సేవల పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గడిపే మల్లేష్ మాట్లాడుతూ ఆస్పత్రిలో పేషెంట్స్ ఉన్న బెడ్లపై బెడ్ సీట్లు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండి పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ వైద్యాధికారులకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దని చెప్పినా సూపరిడెంట్ తీరు మారడం లేదన్నారు. వైద్యం కోసం వచ్చే పేదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సూపర్డెంట్ రమేష్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమయానికి కొనుగోలు చేయరు

- రైతులకు తప్పని ఇబ్బందులు
- అకాల వర్షాలతో నష్టాలు

నవ తెలంగాణ - సిద్దిపేట




ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్ యార్డ్ వరకు తీసుకువచ్చినా సమయానికి కొనుగోలు జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం కురిసిన వర్షానికి సిద్దిపేట మార్కెట్ యార్డులో ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. తడిసిన ధాన్యాన్ని బీఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, దరిపల్లి శ్రీనివాస్‌లు పరిశీలించి, రైతుల బాధకాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మార్కెట్ యార్డుకు వారం రోజుల క్రితం తీసుకొచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో అవి పూర్తిగా తడిసిపోయాయని, దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆరోపించారు. ఎలాంటి షరతులు, కటింగులు విధించకుండా తడిసిన ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తడిసిన వరి ధాన్యాన్ని ఒక్క గింజ లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసేంతవరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని, రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే సిద్దిపేట మార్కెట్ యార్డులో నెలకొన్న హమాలీ కార్మికుల సమస్యను, లారీల సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎం సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



3నవతెలంగాణ - ములుగు

వంద కార్లతో ములుగు మండలం నుండి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కు ములుగు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో బయలుదేరారు. శనివారం మెదక్ లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కు ములుగు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో సుమారు 100 కార్లతో బయలుదేరామని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ బిజెపి బి ఆర్ ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని కాంగ్రెస్ పార్టీకి ఓటు వసి భారీ మెజారిటీతో నీలం మధును గెలిపించాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నల్ల శ్రీనివాస, మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, కడపల నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస, సింగం రాజు యాదవ్, కృష్ణ, భూపాల్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




నవతెలంగాణ - కొండపాక

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి సభకు కొండపాక మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, ఐ ఎన్ టి ఎస్ సి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ ల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్

శనివారం మెదక్ పట్టణంలో నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సభ కోసం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరుకావడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు అన్నారు. మెదక్ ఎంపీ నీలం మధు విజయాన్ని ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్దెల





స్వామి నాయకులు మల్లారెడ్డి సందీప్ రెడ్డి అది వేణుగోపాల్ సూరంపల్లి లక్ష్మయ్య పటేల్, పడాల మల్లేశం రాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - జగదేవపూర్

మెదక్‌లో నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు జగదేవపూర్ మండలం, గజ్వేల్ నియోజకవర్గ నాయకులతో కలిసి గజ్వేల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, తీగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు శనివారం తరలివెళ్లారు. మెదక్ నుంచి కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌టియూసి జిల్లా అధ్యక్షుడు రవీందర్, యువజన కాంగ్రెస్ గజ్వేల్ అసెంబ్లీ మాజీ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, స్వామీ, రవి, ఆగమల్లు, భాను చారీ, యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశంను గెలిపించాలి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



భువనగిరి ఎంపీగా బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు, ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని కూటిగల్, కొండాపూర్, బెక్కల్, తోర్నాల, లింగాపూర్, జాలపల్లి, దూల్మిట్ట కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశం ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేశ్వర్‌రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు మంద యాదగిరి, మాజీ జడ్పిటిసి నాచగోని పద్మా వెంకట్ గౌడు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి నాయకులు దుబ్బుడు వేణుగోపాల్ రెడ్డి, దోమ బాలకృష్ణ, చొప్పరి సాగర్, తాళ్లపల్లి బిక్షపతి గౌడ్, నలగొప్పుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ విద్యార్థులకు ప్రోగ్రెసివ్ కార్డులు అందజేత

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన చేబర్తి 1,2, అంగన్వాడి పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో చేరడానికి సంబంధించిన ప్రోగ్రెసివ్ కార్డులను శనివారం ఐసిడిఎస్ సూపర్ వేజర్ దోబోరా రాణి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోగ్రెసివ్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు బాల్యం నుంచే క్రమశిక్షను అలవర్చుకోవాలన్నారు. బాల్యంలో కష్టపడితేనే భవిష్యత్తులో సుఖపడతారని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు రాణి,స్వప్న, తదితరులున్నారు.

కన్నుల పండువగా సీతారాముల రథోత్సవం

నవతెలంగాణ - కొండపాక

కుకునూర్ పల్లి మండల కేంద్రంలో శ్రీ రామ నవమి పర్వదిన ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన గరుడ సేవా రథోత్సవం కన్నుల పండువగా సాగింది. మహిళలు మంగళహారుతులతో స్వాగతం పలుకుతూ మెక్కులు తీర్చుకున్నారు.రథోత్సవంలో మాజీ సర్పంచ్ బోడపట్ల అయిలం యదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ రథోత్సవంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మెన్ వంటెరు ప్రతాప్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్, జిల్లా ఆర్యవైశ్య సముఘం అధ్యక్షుడు కాసం నవీన్ పి ఎస్ ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్, ఎం పి టి సి భూములు గౌడ్ , గౌటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ మాటలు మతిస్థిమితం లేనివి..?

నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

బీజేపీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ మతిస్థిమితం కోల్పోయి పూటకో మాట మాట్లాడుతున్నాడని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు విమర్శించారు. శనివారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెల్లారి లేస్తే తెలంగాణ బిల్లును తెలంగాణ ఏర్పాటును అవమానపరిచిన మోడీ భజన చేస్తూ అర్థం కాని మాటలు మాట్లాడుతాడన్నారు. కరీంనగర్ కు ఎలాంటి అభివృద్ధి చేయని బండి సంజయ్ మనకు వద్దని ప్రజలు అంటున్నారన్నారు. దేవుడి పేరు చెప్పి ఓట్లు తీసుకునేందుకు పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుత్నున్నరని అన్నారు. రేపు కరీంనగర్ ప్రజలు ఇచ్చే తీర్పుకు మీకు దిమ్మతిరిగి పోతుందన్నారు. ప్రజల అభిప్రాయ సేకరణ మేరకు బిజెపి నాయకుల కోసం పిచ్చాసుపత్రిలో చేర్చేలా తాము కరీంనగర్ హెడ్ క్వార్టర్ లో, హుస్నాబాద్ హెడ్ క్వార్టర్ లో ఎర్రగడ్డ తరహాలో ఆస్పత్రిని నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ కౌన్సిలర్స్ వల్లపు రాజు ,భూక్య సరోజన, పున్న సది లావణ్య, పోతుగంటి బాలయ్య, సంఘ కుమార్, గాలిపల్లి శ్రీనివాస్ ,ధరావత్ తిరుపతి, లావుడియా వీరన్న నాయక్, కైలు నాయక్, పోలు సంపత్, కేశవిని రమేష్ ,పూదరి శ్రీనివాస్ గౌడ్, గట్టు రాములు గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సీతారామ ఉమామహేశ్వరుల కల్యాణానికి గోటి తలంబ్రాలు


నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్‌లో మే 2వ తేదీన జరిగే సీతారామ ఉమామహేశ్వర కల్యాణానికి గోటి తలంబ్రాలు అందించనున్నట్టు గోటి తలంబ్రాల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. భద్రాచల సీతారాముల కల్యాణానికి తమ సంస్థ నుండి 150కిలోల గోటి తలంబ్రాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి బిక్షపతి, నంగునూరి సత్యనారాయణ, దూబకుంట మైత్రములు, దూబకుంట ప్రభాకర్, దూబకుంట గాలయ్యా జగ్గారి శేఖర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

రైతు కూలీ పోరాట సమితి డిమాండ్

నవ తెలంగాణ - దౌల్తాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతుకూలీ సమితి ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీ అధ్యక్షుడు చాతిరి స్వామి అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐకెపి కొనుగోలు కేంద్రాలు నామమాత్రంగా ప్రారంభించారు తప్ప ధాన్యాన్ని కొనుగోలు చేయడం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మెదక్‌లో బిజెపి విజయం



నవతెలంగాణ-మర్కుక్ : త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ లో బిజెపి పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపొందడం తధ్యమని సర్పంచ్ అప్పాల స్వరూప మల్లేశం ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ బిజెపి వైపు ఉన్నారని అన్నారు.

దేశ భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులే

నవ తెలంగాణ- దుబ్బాక : విద్యార్థులకు క్రమశిక్షణను నేర్పుతూ వారిలో నైపుణ్యం పెంపొందించేలా విద్యా బోధన చేస్తూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే నిర్మా తలుగా చేసేది ఉపాధ్యాయులేనని డీఈఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు తమ అనుభవాలను జోడిస్తూ మెరుగైన విద్య బోధనను అందించాలన్నారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభలో డీఈఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. సిద్దిపేట అర్బన్,రూరల్,తోగుట్ట,దుబ్బాక ఎంఈఓ లు,మండలంలోని ఉపాధ్యాయులు,సీఆర్పీ లు,ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.